


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 128 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ శనివారం 18 జనవరి 2025 పేజీలు : 12 వెల : 2/-



## విశాఖ ఉక్కు కర్మాగారానికి

# మోడీ వరం

**పట్టుదలతో పనిచేశాం-చిత్తశుద్ధితో ముందుకెళ్ళాం- అద్భుత ఫలితాలు సాధించాం : ముఖ్యమంత్రి చంద్రబాబు**

- విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ.11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటించిన ప్రధాని మోదీకి ధన్యవాదాలు
- ఆంధ్రుల అభీష్టం, కార్మికుల శ్రమ ఫలించింది
- విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సమర్థవంతంగా నిర్వహించడంలో మేనేజ్మెంట్, కార్మికులు బాధ్యత తీసుకోవాలి
- డబుల్ ఇంజిన్ సర్కార్ తో డబుల్ డిజిట్ గ్రోత్ కల సాకారమవుతోంది
- ఏడు నెలల్లోనే రాష్ట్రానికి రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి
- రూ. 2 లక్షల కోట్ల పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ. 11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారికి, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. స్టీల్ ప్లాంట్ కు ప్యాకేజీ ఇచ్చే విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, భారీ పరిశ్రమల మంత్రి కుమారస్వామిని ఎన్డీఏ తరపున, రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేకంగా అభినందిస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇది సమిష్టి కృషి వల్లే సాధ్యమైందన్నారు. ఏడు

మిగతా 2



## ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు..!

ఏడాది ఖరీఫ్ ధాన్యం సేకరణ కోసం అవసరమైన రూ.700 కోట్ల నిధుల్ని ఎన్సీడీసీ నుంచి తీసుకునేందుకు పౌరసరఫరాల కార్పోరేషన్ కు బదిలీ చేసేందుకు కేబినెట్ అనుమతి ఇచ్చింది. ఏపీ ఫెర్రో అల్లాయిస్ ఉత్పత్తిదారుల విద్యుత్ సుంకంలో గతంలో ఇచ్చిన తగ్గింపుల్ని మరో ఆరు నెలలు పొడిగించాలని నిర్ణయించారు. 62 నియోజకవర్గాల్లో 63 అన్న క్యాంటీన్ల ప్రారంభానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అన్న క్యాంటీన్ల నిర్వహణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి మెరుగ్గా ఈ పథకం అమలు చేయాలని నిర్ణయించింది. తోటపల్లి బ్యారేజ్ మీద హైడ్రో విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటుకు అనుమతి ఇచ్చారు. కొప్పర్తి, ఓర్వకల్లుతో పాటు రాయలసీమలోని పలు గ్రామాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ల అభివృద్ధి కోసం స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల్ని మినహాయిస్తూ కేబినెట్ మరో నిర్ణయం తీసుకుంది. పేదలందరికీ ఇళ్లు కింద గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇచ్చేందుకు వీలుగా మార్గదర్శకాలు జారీ చేసందుకు కేబినెట్ అనుమతించింది. గతంలో ఏ పథకంలోనూ లబ్దిదారులు రుణాలు పొంది ఉండకూడదని, ఆధార్ కార్డు తప్పనిసరి ఉండాలని వీటికి పరిమితులు పెట్టబోతున్నారు. గతంలో ఇళ్ల నిర్మాణం కోసం ఇచ్చిన లేఅవుట్ లు నివాస యోగ్యంగా లేనందున వాటిని రద్దు చేసి తిరిగి కొత్తగా కేటాయించాలని కేబినెట్ నిర్ణయించింది. కొన్ని లేఅవుట్ లలో కొన్ని ఇళ్ల మాత్రమే కట్టి మిగతా ప్రాంతం ఖాళీగా ఉండటం వంటి కారణాల వల్ల ఇళ్లు కట్టుకోని వారి స్థలాల్ని రద్దు చేసి తిరిగి వేరే చోట

మిగతా 2

## ఇమ్రాన్ ఖాన్ జీవితం జైలు పాలే

### మరో 14 ఏళ్ల శిక్ష



సాధారణ జట్టుగా ఉన్న పాకిస్థాన్ క్రికెట్ జట్టును ప్రపంచ చాంపియన్ చేసిన ఆ నాయకుడు రాజకీయాల్లో మాత్రం ప్రత్యర్థులను తట్టుకోలేకపోయాడు.. ప్రతిభ ఉన్న కుర్రాళ్లను వెలికితీసి సానపట్టిన ఆ గొప్ప కెప్టెన్.. దేశ ప్రధానిగా మాత్రం అవినీతి ముద్ర వేసుకున్నాడు..70 ఏళ్లు దాటిన వయసులో జైలు శిక్షను అనుభవిస్తూ.. ఇక జీవితం అక్కడే ముగిసిపోయేలా కనిపిస్తున్నాడు. ప్రజా ప్రభుత్వం కంటే సైన్యం పెత్తనం ఎక్కువగా ఉండే పాకిస్థాన్ లో మాజీ ప్రధాని, తెహ్రీక్ ఎ పాకిస్థాన్ పార్టీ అధినేత ఇమ్రాన్ ఖాన్ కు మరిన్ని కష్టాలు ఎదురయ్యాయి. అల్ ఖాదిర్ కేసులో ఇమ్రాన్, ఆయన భార్య

మిగతా 2

## ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్, పార్లమెంట్ సమావేశాలు



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జనవరి 31 నుంచి జరిగే అవకాశం ఉంది. సమావేశాల ప్రారంభం రోజున పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. రెండు విడతలుగా జరిగే ఈ సమావేశాలు జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరగనున్నాయి. ఫిబ్రవరి 1న 2025–26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. మార్చి

మిగతా 2

## మారుతున్న లెక్కలు

### గెలుపు దక్కేదక్కడే..!!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఢిల్లీలో ఎన్నికల ఉత్కంఠ కొనసాగుతోంది. పోలింగ్ సమయం దగ్గర పడుతున్న కొద్దీ పార్టీలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. అధికారం నిలబెట్టుకొనేందుకు ఆప్ ఇతర పార్టీల కంటే ముందుగానే రంగంలోకి దిగింది. కాంగ్రెస్ పూర్తిగా తమ ఎన్నికల హామీలైన గ్యారంటీల పైనే ఎక్కువగా ఆశలు పెట్టుకుంది. బీజేపీ ఈ సారి గెలుపు ఖాయమనే ధీమాతో ఉంది. కానీ, క్షేత్ర స్థాయి లో లెక్కలు మారుతున్నాయి. ఏ

మిగతా 2

## డ్రాగన్ కంట్రీకి తప్పని టెన్షన్

### ఏటా డౌన్ ఫాల్



డ్రాగన్ దేశం ఇబ్బందుల్లో పడింది. ప్రపంచంలో రెండో స్థానంలో ఉన్న చైనాను ఇప్పుడు మరో సమస్య తీవ్రంగా వేధిస్తోంది. ఆ సమస్య నుంచి బయటపడేందుకు ఇప్పటికే ఆ దేశం నానా ప్రయత్నాలు చేసింది. అయినప్పటికీ

మిగతా 2

## పోలవరం నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైన డయాఫ్రం వాల్ నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయి. 1.5 మీటర్ల మందంతో వాల్ నిర్మించేందుకు కేంద్ర జల సంఘం ఆమోదం తెలిపింది. రాష్ట్ర జలవనరులశాఖ, ప్రధాన కాంట్రాక్టర్ మేఘా, సబ్ కాంట్రాక్టు సంస్థ బావర్ రూపొందించిన డిజైనుకే సీడబ్ల్యూసీ ఆమోదం తెలిపింది. నిర్మాణ పనుల్లో ఏమైనా సమస్యలు వస్తే వాటికి రాష్ట్ర జలవనరుల శాఖతో పాటు కాంట్రాక్టు సంస్థలు బాధ్యత వహించాలని సీడబ్ల్యూసీ స్పష్టం చేసింది. డయాఫ్రం వాల్ నిర్మాణానికి సీడబ్ల్యూసీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ప్రాజెక్టు పనులకు ప్రధాన అడ్డంకి తొలగిపోయినట్లైంది. సెంట్రల్ సాయిల్ – మెటీరియల్స్ రీసెర్చ్ స్టేషన్ ప్రతిపాదించిన టీ–5 ప్లాస్టిక్ కాంక్రీట్ మిశ్రమాన్నే ఉపయోగించాలని సీడబ్ల్యూసీ సూచించింది. దీంతో ఈ నెల 18 నుంచి పనులు ప్రారంభించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. డయాఫ్రం వాల్ నిర్మాణానికి అవసరమైన మెటీరియల్, యంత్రాలు, నిపుణులను కాంట్రాక్టు సంస్థ బావర్ సమకూర్చుకుంది. ప్రభుత్వం అనుమతించిన వెంటనే పనులు

మిగతా 2

## కర్నూలుకు ఏపీ సర్కార్ గుడ్‌న్యూస్



**కర్నూలు, విశ్వంవాయిస్ న్యూస్ :** కాలుష్యాన్ని తగ్గించేందుకు, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పీపుల్ టెక్

మిగతా 2

## ఏపీ సచివాలయాల్లో భారీ మార్పులు




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో ఏర్పాటైన గ్రామ, వార్డు సచివాలయాల వల్ల అనుకున్న స్థాయిలో ప్రభావం లేదని భావిస్తున్న కూటమి

మిగతా 2

## ఏపీలో మళ్లీ భూముల సర్వే

### జగన్ తప్పుకు చంద్రబాబు కొనసాగింపు ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో మళ్లీ వివాదాస్పద భూముల రీసర్వేకు రంగం సిద్ధమవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 20న అంటే సోమవారం నుంచి భూముల

మిగతా 2

## సీతానగరం మండలంలో రెచ్చిపోయిన పందెంరాయుళ్లు



4

## అవును వాళ్ళిద్దరూ ఇష్టపడ్డారు

4



## మీ రుణం తీర్చుకోలేను : లోకేష్ ఎమోషనల్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలుగుదేశం సరికొత్త చరిత్ర సృష్టించింది. గత రికార్డులు తిరగరాస్తూ కోటి సభ్యత్వాలతో కొత్త రికార్డు నెలకొల్పింది. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామగ్రామాన ఒక పండగలా నిర్వహించారు. ఊరూవాడా జై టిడిపి నినాదాలతో హోరెత్తించారు. తెలుగు రాష్ట్రాలతో పాటుగా ఇతర ప్రాంతాల్లో నూ టీడీపీ సభ్యత్వానికి మంచి స్పందన కనిపించింది. టీడీపీ సాధించిన ఈ అరుదైన ఘనతకు కారణమైన కార్యకర్తలకు పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బహిరంగ లేఖ రాసారు. టీడీపీలో కార్యకర్తే అధినేత అంటూ కీర్తించారు. కేడర్ త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఎమోషనల్ అయ్యారు. కొత్త రికార్డు టీడీపీ కోటి మంది సభ్యత్వం పూర్తి చేసుకుంది. ఈ సమయాని పార్టీ కార్యకర్తలకు రాసిన లేఖలో నారా లోకేష్ పలు అంశాలను ప్రస్తావించారు. నాడు ఎన్టీఆర్ పెట్టిన పార్టీ నేడు కోటి మందితో అతి

మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## ఎన్నాళ్లీ డోలిమోతలు?

ఒక దేశం అభివృద్ధి చెందటం అంటే ఏమిటి? విద్య, వైద్యం, నివాసం, ఆహారం వంటి ప్రాథమిక అవసరాలు అందరికీ అందుబాట్లో ఉండడం. వీటి లేమి కారణంగా ఏ ఒక్కరూ జీవనానికి ఇబ్బంది పడకుండా బతకడం. కానీ, ఆచరణలో మన అభివృద్ధి అత్యంత అసమంగా ఉంది. కనీస సదుపాయాలు కనీసంగా కూడా అందుబాట్లో లేక మన రాష్ట్రంలోని కొండ ప్రాంతాల్లో, మారుమూల మైదాన గ్రామాల్లో అత్యవసర వైద్య సేవల కోసం జనం అల్లాడిపోతున్న దీనస్థితి దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. డోలీల్లో కూర్చోబెట్టుకొని గర్భిణీలను, బాలింతలను మోసుకొస్తున్న హృదయవిదారక దృశ్యాలు తరచూ చోటు చేసుకోవడం%ా% డెబ్బరు ఐదేళ్ల పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం. అన్ని గిరిజన గ్రామాలకు రహదారులు వేస్తామని, డోలీ మోతల అవసరం లేకుండా చేస్తామని మూడు నెలల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ ఇంకా మాట దశలోనే ఉంది. ఈలోగానే ఉత్తరాంధ్రలో ఆరేడు డోలీమోతల సంఘటనలు వెలుగు చూశాయి. అల్లూరి జిల్లాలోని గూడెం కొత్తవీధి మండలం గూనలంక గ్రామానికి చెందిన గర్భిణీ బుధవారం పురిటినొప్పులు పడుతున్న సమయంలో కుటుంబ సభ్యులు ఆమెని ఎనిమిది కిలోమీటర్ల దూరం డోలీలో మోసుకు రావాల్సి వచ్చింది. కొండదారిని దాటి, రోడ్డుకు వచ్చాక అక్కడి నుంచి అంబులెన్సులో చింతపల్లి ప్రభుత్వాసుపత్రిలో చేర్చటం, అక్కడ సహజ ప్రసవం జరిగి, తల్లీబిడ్డలు క్షేమంగా ఉండడం కొంత ఉపశమనం. ఏ సామాజిక, ఆర్థిక తరగతికి చెందిన తల్లికయినా బిడ్డకు జన్మనివ్వడం అనే ప్రక్రియ ప్రాణాంతకంగా మారకూడదు. ఎప్పుడేం జరుగుతుందోనన్న నరకయాతనకు గురి కాకూడదు. కానీ, కొండ ప్రాంతపు గిరిజన తల్లులకు ప్రసవవేదన ప్రాణం పోయేంత దారుణంగా మారిపోతోంది. వైద్యసేవలు అందుబాట్లో లేక, సహజ ప్రసవం జరగక, అత్యవసర స్థితి ముంచుకొచ్చిన సమయంలో మండల కేంద్రాల్లోని ప్రభుత్వాసుపత్రులకు తోడ్కొని పోవటమే పెద్ద గండంగా పరిణమిస్తోంది. నొప్పులు పడుతున్న గర్భిణీకి ఆ పరిస్థితే మహా నరకయాతన. అలాంటి స్థితిలో డోలీలో వేసుకొని, ఎగుడు దిగుడు దారుల్లో, రాళ్లూ రప్పల తోవల్లో, ఎండో వానో చలో వెంటాడే సమయాల్లో తరలించటం ఎంత దుర్భరం! ఎంత దయనీయ దుఃఖభరిత సందర్భం! ఈ దృశ్యాన్ని, దుఃఖాన్ని ఊహించుకుంటేనే మనసు విచలితమైపోతోంది. గిరిజన తల్లులు దశాబ్దాలు తరబడి ఈ బాధనీ, భయాన్ని అనుభవిస్తున్నారు. అనేక వందల సార్లు ఈ అసహాయ స్థితి, ఆర్తనాదమూ పాలకుల దృష్టికి వచ్చినా, చెవికి సోకినా పరిస్థితిని మార్చటానికి చేసింది దాదాపు శూన్యం. దేశంలో ఇప్పటికీ ఏటా 24 వేల మంది తల్లులు ప్రసవ సమయంలో ప్రాణాలు కోల్పోతుండగా, అందులో అత్యధికులు కొండిపాంత నివాసితులే! రెక్కాడితేనే కానీ డొక్కాడని పేద తల్లులే! ప్రతి వెయ్యి మంది నవజాత శిశుమరణాల్లో దేశం సగటు 26 అయితే, 25 మరణాలతో మన రాష్ట్రం 23వ స్థానంలో ఉంది. ఈ పరిస్థితిని చక్కదిద్దుకోవటానికి పాలకులు చాలా చర్యలు చేపట్టాల్సి ఉంది. గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్య సేవలు మెరుగుపర్చాలంటే- మైదాన ప్రాంతాల వలె జనాభా సంఖ్యనో, జనసాంద్రతనో పరిగణనలోకి తీసుకోకూడదు. నివాస ప్రాంతాల భౌగోళిక వైవిధ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రాథమిక వసతులు కల్పించాలి. సురక్షిత నీరు లేక, పోషకాహారం అందక అతిసార, విషజ్వరాలు వంటి సాధారణ జబ్బులకు గుర్రై ఏటా వందలాది మరణాలు గిరిజన ప్రాంతాల్లో సంభవిస్తున్నాయన్న వాస్తవాన్ని గుర్తెరగాలి. అప్పటికప్పుడు గంభీరమైన ప్రకటనలు చేసి, ఆ తరువాత మరచిపోయే ధోరణికి పాలకులు స్వస్తి చెప్పాలి. మన్యంలో డోలీ మోతలు లేని విధంగా అన్ని చర్యలూ తీసుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రకటించారు. హెల్దీ, వెల్దీ, హ్యాపీ స్వర్ణాంధ్రను సాధిస్తామని చంద్రబాబు 2047 విజన్ పత్రంలో స్వప్నావిష్కరణ చేశారు. ఆ కల సంగతి తరువాత. ముందు తగినన్ని నిధులు కేటాయించి, డోలీ మోతల్లేని, అకాల మరణాలు లేని స్థితిని సాధించాలి. నెలకొకసారి ఏజెన్సీలో బస చేసి, సమస్యలను పరిష్కరిస్తానని పవన్ కళ్యాణ్ చెప్పారు. ఆ దిశగా చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలి. కేంద్రంలోని బిజెపి రకరకాల పేర్లతో గిరిజన ప్రాంతాల్లో మతోన్మాదం చొప్పించే ప్రణాళిక మీద ఎక్కువ శ్రద్ధ చూపుతుంది తప్ప- గిరిజనుల విద్య, వైద్యారోగ్యాల గురించి, కనీస సదుపాయాల కల్పన గురించీ పట్టించుకోవటం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాటలకే పరిమితం కాకుండా గట్టి చేతలను చేపడితేనే మన్యానికి డోలీమోతల వెతలు తప్పుతాయి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## జీవితం జైలు పాలే

బుష్రా బీబీలను కోర్టు దోషులుగా తేల్చింది. ఇమ్రాన్ కు 14 ఏళ్ల జైలు శిక్ష పడగా.. బుష్రాకు ఏడేళ్ల జైలు శిక్ష పడింది. అడియాలా జైలులో పటిష్ఠ భద్రత నడుమ న్యాయమూర్తి ఈ తీర్పు ఇచ్చారు. అల్ ఖాదిర్ కేసును ఇమ్రాన్ దంపతులపైనే కాక మరో ఆరుగురి పైనా పాకిస్థాన్ నేషనల్ అకౌంటబులిటీ బ్యూరో 2023లో నమోదు చేసింది. లండన్ లో ఉండే పాక్ రియల్టర్ మాలిక్ రియాజ్ హుసేన్ నుంచి వసూలుచేసిన 19 కోట్ల పౌండ్లను బ్రిటన్ పాకిస్థాన్ కు ఇవ్వగా దానిని ఇమ్రాన్ దంపతులు గోల్‌మాల్ చేశారనేది ఈ కేసు. దీనినే అల్ ఖాదిర్ ట్రస్టు కేసు అంటున్నారు. డబ్బు వచ్చిన సమయంలో ఇమ్రాన్ ప్రధానిగా ఉన్నారు. దానిని జాతీయ ఖజానాలో జమ చేయకుండా.. సుప్రీంకోర్టు గతంలో రియాజ్ కు విధించిన జరిమానాలో కొంత మొత్తాన్నికట్టేందుకు అనుమతించారని నేషనల్ అకౌంటబులిటీ అభియోగం మోపింది.

## పార్లమెంట్ సమావేశాలు

10 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండో విడత సమావేశాలు జరగనున్నాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కారణంగా ఫిబ్రవరి 5న పార్లమెంటు కార్యకలాపాలకు సెలవు ఇవ్వనున్నారు. ఈ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఎప్పటిలాగే వేతన జీవులు తమకు ఏదైనా ఉపశమనం లభిస్తుందా? అని ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే ఈసారి పన్ను చెల్లింపుదారులకు ఊరటనివ్వాలని కేంద్రం భావిస్తున్నట్లు సమాచారం. ఇలా చేయడం వల్ల సామాన్యుల కొనుగోలు శక్తి పెరిగి, వృద్ధికి ఊతం లభిస్తుందని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. వేతన జీవులకు ఊరట కలిగిస్తే.. ప్రత్యక్ష పన్నులు, జీఎస్టీ వసూళ్లు పెరిగి, ఖజానాకు పెద్ద మొత్తంలో రాబడి వస్తుందని భావిస్తున్నట్లు సమాచారం. మరోవైపు, 2023-24 ఆర్థిక సంవత్సరంలో 8.2 శాతం వృద్ధిని నమోదు చేసిన భారత ఆర్థిక వ్యవస్థ.. 2024-25లో 6.4 శాతం మాత్రమే వృద్ధిని నమోదు చేయొచ్చని కేంద్ర గణాంక కార్యాలయం అంచనాలను వెల్లడించింది. ఆర్?బీఐ కూడా 6.6 శాతం వృద్ధిని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో 2025 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం వృద్ధికి ఊతమిచ్చే చర్యలు చేపట్టొచ్చన్న అంచనాలున్నాయి. మరోవైపు, కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. గతేడాది బడ్జెట్‌లో కొత్త పన్ను విధానంలో రూ.50,000గా ఉన్న స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.75,000కు కేంద్రం పెంచింది. ఈ మొత్తాన్ని మరింత పెంచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## మారుతున్న లెక్కలు

పార్టీ గెలవాలన్నా మహిళా - యువతతో పాటుగా సామాజిక సమీకరణాలు గెలుపు ఓటములను డిసైడ్ చేయనున్నాయి. మారుతున్న లెక్కలు ఢిల్లీ ఎన్నికల్లో సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. మహిళా ఓటర్లే లక్ష్యంగా పార్టీలు ఇప్పటి కే హామీలు గుప్పించాయి. యువతను తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఆప్ ఈ సారి ఢిల్లీలో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో ఉంది. హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల తరువాత బీజేపీలో జోష్ పెరిగింది. ఈ రెండు రాష్ట్రాల్లో ఊహించని దెబ్బ తిన్న కాంగ్రెస్ కు ఢిల్లీ పోరు ప్రతి ష్ఠాత్మకంగా మారుతోంది. కాంగ్రెస్, ఆప్ మధ్య పొత్తు లేకపోవటంతో తమకు కలిసి వచ్చే అంశం గా బీజేపీ భావిస్తోంది. ఆప్ పైన ప్రజల్లో నమ్మకం లేదని కాంగ్రెస్ వాదిస్తోంది. దీంతో, త్రిముఖ పోరు లో ప్రతీ సమీకరణం కీలకంగా మారుతోంది. హామీల పైనే ఆశలు ప్రధానంగా కాంగ్రెస్ తాము ఇచ్చిన గ్యారంటీల హామీల పైనే నమ్మకం పెట్టుకుంది. మహిళల కోసం 'ప్యారీ దీదీ యోజన'ను కాంగ్రెస్ ప్రకటించింది. తాము అధికారంలోకి వస్తే ప్రతినెలా రూ. 2,500 మహిళలకు ఆర్థిక సాయంగా ఇస్తామని హామీ ఇచ్చింది. దిల్లీ ప్రజల కోసం 'జీవన్ రక్ష యోజన' పైన అభయం ఇచ్చింది. దీని కింద రూ.25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా ఇస్తామని పేర్కొంది. దిల్లీలోని నిరుద్యోగ యువత కోసం 'యువ ఉడాన్ యోజన'ను ప్రకటించింది. నిరుద్యోగ యువతకు ప్రతి నెలా రూ. 8,500 చొప్పున ఒక ఏడాది పాటు ఇస్తామని హామీ ఇచ్చింది. తాజాగా.. 300 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు సిలిండర్, ఉచిత రేషన్ కిట్‌ల పైన హామీలు గుప్పించింది. త్రిముఖ పోటీలో ప్రస్తుతం అందుతున్న క్షేత్ర స్థాయి సమాచారం మేరకు ఆప్?, బీజేపీ మధ్య ప్రధానంగా పోటీ నెలకొనగా- సత్తా చాటేందుకు కాంగ్రెస్?తన వంతు ప్రయత్నాలు చేస్తోంది.

## తప్పని టెన్షన్

ఫలితాలు కనిపించడం లేదు. ఒకప్పుడు ప్రపంచంలో జనాభాలో చైనా టాప్ ప్లేసులో కొనసాగింది. కానీ.. ఇప్పుడు అదే దేశం జనాభా వృద్ధిలో కొట్టుమిట్టాడుతోంది. జనాభా వృద్ధి లేక నానాటికీ పరిస్థితి దిగజారిపోతోంది. వరుసగా మూడో ఏడాది కూడా చైనా జనాభా తగ్గిపోవడం మరింత ఆందోళనకు గురిచేసింది. 2024 సంవత్సరం చివరి నాటికి చైనాలో 140.8 కోట్ల జనాభా ఉండేది. 2023తో పోలిస్తే 13.90 లక్షల మేర జనాభా తగ్గిపోయింది. అయితే.. ఈ గణాంకాలను సైతం చైనా ప్రభుత్వం శుక్రవారం అధికారికంగా రిలీజ్ చేసింది. %ూశ్రీంశీ =ఝఎ% - ఇమ్రాన్ ఖాన్ జీవితం 'జైలు పాలే..'.. మరో 14 ఏళ్లు శిక్ష ఏటా జనాభా తగ్గుతుండడంతో ఇది చైనాకు ప్రతికూల అంశంగా ఆర్థిక రంగ నిపుణులు అంటున్నారు. ఇప్పటికే చైనాలో వృద్ధుల జనాభా పెరుగుతోందని, పనులు చేయగలిగే సామర్థ్యం ఉన్న వారి సంఖ్య తగ్గుతోందని, యువత సంఖ్య పూర్తిగా తగ్గుముఖం పడుతోందని వారు అంటున్నారు. ఫలితంగా జనాభా తగ్గిపోతున్న జపాన్, దక్షిణ కొరియా, హాంకాంగ్, తూర్పు ఐరోపా దేశాల జాబితాలో చైనా సైతం చేరిపోయింది. చైనాలో ప్రతి 104 మంది పురుషులకు 100 మంది మహిళలు మాత్రమే ఉన్నారు. ఈ లెక్కలు చైనా ప్రభుత్వం అధికారికంగా విడుదల చేసినప్పటికీ.. ఈ లెక్కలు వాస్తవికతకు దూరమని పలువురు అంటున్నారు. పురుష, మహిళ జనాభాలో వ్యత్యాసం ఇంకా చాలా వరకు ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. చైనా జనాభాలో ఐదింట ఒకవంతు లేదంటే 22 శాతం మంది 60 ఏళ్లకు పైబడిన వారే ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నారు. ప్రధానంగా 31.30 కోట్ల మంది వృద్ధులు ఉన్నారని లెక్కల్లో తేలింది. 2035 నాటికి ఈ వయో పరిమితికి చేరుకునే వారి సంఖ్య జనాభాలో 30 శాతం మించుతుందని అంచనాలు వెల్లడిస్తున్నాయి. 2023తో పోలిస్తే 2024లో చైనాలోని గ్రామీణ ప్రాంతాల నుంచి దాదాపు కోటి మంది పట్టణాలు, నగరాలకు వలస వెళ్లినట్లు నివేదికలో స్పష్టం చేశారు. అలాగే.. చైనాలో పట్టణీకరణ రేటు 67 శాతంగా ఉందని తెలిపింది. చైనా దేశంలో ప్రజల జీవన వ్యయం బాగా పెరిగింది. దీంతో చాలా మంది యువత త్వరగా పెళ్లి చేసుకునేందుకు ఆసక్తి చూపడం లేదని వాస్తవం. సరైన ఆదాయమార్గాలు లేకపోవడంతో పెళ్లయిన వారు సైతం పిల్లలను కనేందుకు సాహసం చేయడం లేదని తెలుస్తోంది. అందుకే చైనాలోని వృద్ధుల సగటు ఆయుర్దాయం బాగా పెరిగినట్లు అంచనాలు వెల్లడిస్తున్నాయి. ఇక ఇదే సమయంలో జననాల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఫలితంగా ఆ ప్రభావం దేశ జనాభా తగ్గుదలపై పడింది. ఒక దేశ ఆర్థిక శక్తిని ముందుకు నడిపించడంలో అత్యంత కీలక పాత్ర పోషించేది పనిచేసే యువకులే. జనాభా అండతోనే ప్రపంచంలోనే బలమైన ఆర్థిక శక్తిగా చైనా ఎదిగింది. అలాంటి దేశానికి ఇప్పుడు జనాభా తగ్గుదల శాపంగా మారింది. గతంలో జనాభా పెరుగుదలను కట్టడి చేసేందుకు ఒక బిడ్డనే కనాలని నిబంధనను విధించింది. కానీ.. ప్రస్తుత పరిస్థితుల్లో ఆ నిబంధనను ఎత్తేసింది. ముఖ్యంగా గత నాలుగేళ్లుగా జనాభా పెరుగుదలపైనే ఆ దేశం దృష్టి పెట్టింది. ఎక్కువ మంది పిల్లల్ని కనేందుకు దంపతులకు ప్రోత్సాహకాలను సైతం ప్రకటించింది. మరోవైపు.. గత సంవత్సరం అక్టోబర్ - డిసెంబర్ త్రైమాసికంలో చైనా ఆర్థిక వ్యవస్థ 5.4 శాతం వృద్ధి రేటును సాధించినట్లు అక్కడి ప్రభుత్వం తెలిపింది. దేశంలోని కంపెనీలకు ఉద్దీపన ప్యాకేజీలు ఇవ్వడం, ఎగుమతుల జోరు ఉండడంతో ఇది సాధ్యపడింది. డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న అమెరికా అధ్యక్ష పగ్గాలు చేపట్టగానే చైనా సరుకులపై పన్నులు పెంచుతారనే ఆందోళన నేపథ్యంలో ఈ మూడు నెలల వ్యవధిలో భారీగా ఎగుమతులు జరిగాయి.

## మోడీ వరం

నెలల్లోనే ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నామని, ఏపీకి అన్నీ మంచిరోజులేనని ముఖ్యమంత్రి అన్నారు.

**విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు :** విశాఖ స్టీల్ ప్రాంట్ కోసం విశాఖ నగర వాసులే కాకుండా ఎంతోమంది ఉద్యమాలు, ఆందోళనలు చేశారు. ఎందరో ప్రాణత్యాగాలు చేశారు. తెలుగుజాతి సాధించుకున్న ఉక్కు ఫ్యాక్టరీని కాపాడుకోవడానికి ఏడు నెలలుగా అన్ని ప్రయత్నాలు చేశాము. 1996లో స్టీల్ ప్లాంట్ కు ఇబ్బందులు వస్తే నాటి ప్రధాని వాజ్ పేయితో మాట్లాడి రూ.1650 కోట్లు సాధించాము. స్టీల్ ప్లాంట్ కు ఎప్పుడు ఇబ్బంది వచ్చినా ఆదుకుంది ఎన్డీఏ ప్రభుత్వమే. అదే సమయంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్నదీ తెలుగుదేశమే.

**గత పాలకులు స్టీల్ ప్లాంట్ ను నిర్లక్ష్యం చేశారు :** గడిచిన ఐదేళ్లలో విశాఖ స్టీల్ ప్లాంట్ ను నిర్లక్ష్యం చేయడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి. స్టీల్ ప్లాంట్ ను కాపాడతామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం. ఇందుకోసం విశాఖ ఎంపీ భరత్ తనవంతు కృషి చేశారు. ఢిల్లీలో అనేక సమావేశాలు నిర్వహించాము. ఒకసారి ఢిల్లీలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ రాత్రి పన్నెండున్నరకు సమీక్ష చేశారు. పట్టుదలతో పనిచేశాం. చిత్తశుద్ధితో ముందుకెళ్లాం. ప్రధాని మోదీ సానుకూలంగా స్పందించారు.

**అసాధ్యాన్ని సుసాధ్యం చేశాం :** విశాఖ ప్రజల అభీష్టం, కార్మికుల శ్రమ ఫలించింది. నేను విశాఖలో పనిచేసే కార్మికులకు ఒకటే విన్నవిస్తున్నాను. ప్రజలు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. విశాఖ స్టీల్ ప్లాంట్ ను సమర్థవంతంగా నిర్వహించడంలో మేనేజ్మెంట్, కార్మికులు బాధ్యత తీసుకోవాలి. ఈ ఫ్యాక్టరీకి సమర్థవంతులైన సీఈవోను నియమిస్తాము. కావాల్సిన వనరులను సమీకరిస్తాం. స్టీల్ ప్లాంట్ కు 20 వేల ఎకరాల భూములున్నాయి. దేశంలో ఎక్కడా ఏ స్టీల్ ప్లాంట్ కు ఇంత విలువైన భూమి లేదు. అందరం కలిసి కష్టపడితే మంచి ఫలితాలు వస్తాయి. నేను కూడా శ్రద్ధ పెడతాను. ప్యాకేజీ ఇచ్చిన కేంద్రం మెచ్చుకొనేలా పనిచేద్దాము.

**ఏడు నెలల్లో అద్భుత ఫలితాలు సాధించాం :** ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన హామీలన్నీ నెరవేర్చుకుంటూ వస్తున్నాం. అమరావతికి కేంద్రం రూ. 15000 వేల కోట్లు ఈఏపీ ద్వారా ఇప్పించింది. నిలిచిపోయిన పోలవరానికి రూ. 12,157 వేల కోట్లు సాధించాము. రైల్వే జోన్ కు ప్రధాని శంకుస్థాపన చేశారు. ఏడు నెలల్లో రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. రూ. 2 లక్షల 8 వేల కోట్ల పనులకు ప్రధాని శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. టీసీఎస్ రాకతో యువతకు ఉద్యోగాలు వస్తాయి. గూగుల్, ఏఐ, డేటా సెంటర్ తో మంచి ఫలితాలు వస్తాయి. ఇక్కడి నుంచి సింగపూర్ కు సీ కేబుల్ వేసి అనుసంధానిస్తాము. గ్రీన్ హైడ్రోజన్ పై ఎన్టీపీసీ, జెన్ కో జాయింట్ వెంచరుగా రూ. లక్షా 80 వేల కోట్లు ఖర్చు పెట్టబోతున్నాం. మిథల్ ప్రాజెక్టుకు 14 మిలియన్ మెట్రిక్ టన్నుల ఐరన్ ఓర్ ఇచ్చేందుకు కేంద్రం ఒప్పుకుంది. ఇది నక్కపల్లి దగ్గర తొందరలోనే ప్రారంభమవుతుంది. ఒక స్టీల్ సిటీ రానుంది. నక్కపల్లిలో స్టీల్ సిటీనే కాకుండా రూ. 14,000 వేల కోట్లతో ఫార్మా సిటీ వస్తోంది. దీని వల్ల 70 వేల మందికి ఉద్యోగాలు వస్తాయి. త్వరలోనే విశాఖ-అనకాపల్లి కలిసిపోతాయి. ఓర్వకల్లులో రూ.2,786 కోట్లతో ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ, కొప్పర్తిలో ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీకి రూ.2,137 కోట్లు మంజూరయ్యాయి. రూ.55 వేల కోట్ల వ్యయంతో జాతీయ రహదారులన్నీ రాబోయే రెండు, మూడేళ్లలో పూర్తవుతాయి. అమరావతికి 8 లైన్ల అవుటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి కేంద్రాన్ని అనుమతి కోరాను. రూ.400 కోట్లతో టూరిజం కారిడార్ రాబోతోంది. సూర్యలంక, శ్రీశైలం, రాజమహేంద్రవరం, సంగమేశ్వరాలయం వంటి ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధి చేస్తాం.

## కీలక నిర్ణయాలు..!

ఇల్లు కట్టుకునేందుకు వారికి స్థలం కేటాయించాలని నిర్ణయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహం ఉన్న సౌర విద్యుత్ యూనిట్లను పెట్టుకునేలా ప్రోత్సహించాలని మరో నిర్ణయం తీసుకున్నారు. ఆక్రమణలకు గురైన అభ్యంతరం లేని స్థలాల్లో పేదలకు నివాస స్థలాల్ని క్రమబద్ధీకరించాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఆదాయ పెంపుకు ఉన్న అవకాశాలపైనా మంత్రి వర్గం ఇవాళ చర్చించింది. వ్యవసాయంతో పాటు అనుబంధ శాఖల్లో ఆదాయం పెంపుపై మంత్రులతో సీఎం చర్చించారు.

## కేంద్రం గ్రీన్ సిగ్నల్

చేపట్టేందుకు సిద్ధమని సంస్థ ప్రతినిధులు అధికారులకు తెలిపారు. సీడబ్ల్యూసీ నిర్ణయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలిపి ఆయన ఆమోదంతో పనులు చేపట్టాలని మంత్రి నిమ్మల రామానాయుడు భావిస్తున్నారు. అయితే 18న మంచి ముహూర్తం ఉండటంతో తొలుత కొబ్బరికాయ కొట్టి, సీఎం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టు సంస్థ భావిస్తోంది. 2016లో దయాఫ్రం వాలును బావర్ సంస్థే నిర్మించింది. అప్పట్లో వాడిన మిశ్రమాన్నే ఇప్పుడూ వాడాలని నిర్ణయిస్తూ సీడబ్ల్యూసీ ఉత్తర్వులు జారీ చేసింది. వాస్తవానికి డయాఫ్రం వాల్ నిర్మాణంలో విదేశీ నిపుణుల సలహాలు తీసుకోవాలని ప్రభుత్వం భావించింది. అమెరికా, కెనడా నుంచి నిపుణులను రప్పించి వారి సలహాలు తీసుకుంది. అయితే డయాఫ్రం వాల్ నిర్మాణంలో వారికి అనుభవం లేదని పోలవరం ప్రాజెక్టు అథారిటీ, కేంద్ర జల సంఘం తొలి నుంచి చెబుతున్నాయి. అయితే విదేశీ నిపుణులు సూచించిన టీ-16 మిశ్రమాన్ని కాదని, బావర్ ప్రతిపాదించిన టీ-5 కాంక్రీట్ మిశ్రమాన్నే వాడాలని జల సంఘం నిర్ణయించింది.

## గుడ్‌న్యూస్

ఎంటర్ ప్రైజెస్ సంస్థ ప్రతినిధులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో భేటీ అయ్యారు. ఈ సంస్థ కర్నూలు జిల్లా ఓర్వకల్లు దగ్గర 12వందల ఎకరాల్లో ఎలక్ట్రిక్ వెహికిల్ పార్కు నెలకొల్పేందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో ఎంఓయూ చేసుకొంది. ఇందుకు సంబంధించిన వివరాలను పీపుల్ టెక్ గ్రూప్ సీఈవో విశ్వ ప్రసాద్ తెలియచేశారు. వాహన తయారీ, ఆర్అండ్‌డి. కేంద్రాలు, టెస్టింగ్ ట్రాక్స్, ప్లగ్ అండ్ ప్లే ఇండస్ట్రియల్ ప్రాంతాలాంటివి ఇందులో ఉంటాయి. దేశంలో ఇదే తొలి ప్రైవేట్ ఈవీ పార్కు. దీని ద్వారా రూ.13 వేల కోట్ల పెట్టుబడులు వస్తాయనీ, 25 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన వివరించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. 'కర్నూలు జిల్లా ఓర్వకల్లు దగ్గర ఎలక్ట్రిక్ వెహికిల్ పార్క్ ఏర్పాటు కానుండటం ఆహ్వానించదగ్గ పరిణామం. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి ఇదొక మైలు రాయి' అన్నారు. కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించడంపై ప్రధానమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కూడా ఎలక్ట్రిక్ వాహనాలు విరివిగా అందుబాటులోకి వచ్చే దిశగా కృషి చేస్తున్నట్లు పవన్ తెలిపారు. ఈ సమావేశంలో భాస్కర రెడ్డి, రవికిరణ్ ఆకెళ్ళ, బాబ్ డఫ్ఫీ, స్టీవ్ గెర్బర్, హెరాల్డ్ రక్రిజెల్ ఉన్నారు. విజిలెన్స్, ఏసీబీ, శాఖాపరమైన విచారణలు వేగవంతం ఏళ్ల తరబడి కేసులు పెండింగ్ లో ఉంచడానికి కారణాలు, ఎన్ని కేసులు పెండింగ్ లో ఉన్నాయో వాటి వివరాలపై నివేదిక సిద్ధం చేయాలని, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగుల పనితీరు మీద సున్నితమైన విజిలెన్స్ ఉండాలి. వారు అప్రమత్తంగా, అత్యుత్తమంగా పని చేయడానికి ఇది ఉపయోగపడుతుంది. ఉద్యోగుల నిజాయతీ, పనితీరు, నిబద్ధతకు అది ఓ సూక్ష్మదర్శనిలా పని చేస్తుంది. అయితే ఉద్యోగులపై నమోదు అవుతున్న విజిలెన్స్ కేసులు, శాఖాపరమైన విచారణలు, దర్యాప్తులు, చర్యలు ఏళ్ల పాటు పెండింగ్‌లో ఉండిపోవడం ఉద్యోగుల పని తీరుపై ప్రభావం చూపిస్తుందనీ పవన్ స్పష్టం చేశారు. క్రమశిక్షణ చర్యలు, శాఖపరమైన విచారణలకు సంబంధించినవి ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న అంశంపై పవన్ కళ్యాణ్ దృష్టి సారించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్., అటవీ, పర్యావరణ శాఖల్లో ఉన్న విజిలెన్స్, ఏసీబీ, శాఖాపరమైన కేసుల వివరాలు, అవి ఎంత కాలంగా పెండింగ్ లో ఉన్నాయి, అందుకుగల కారణాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని సంబంధిత శాఖల ముఖ్య కార్యదర్శులను ఆదేశించారు.కొన్ని కేసులు 20 ఏళ్ల నుంచి పెండింగ్ లో ఉన్న విషయం డిప్యూటీ సీఎం దృష్టికి వచ్చింది. ఈ విధంగా కేసులు అపరిష్కృతంగా ఉండటం మూలంగా అధికారులు, సిబ్బంది, ఉద్యోగ విరమణ తర్వాత కూడా రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందలేదు. సిబ్బంది తమ ఉద్యోగ కాల పరిమితిలో పదోన్నతుల్లోనూ వెనుకబడిన వారున్నారని గ్రహించారు. ఈ క్రమంలో విజిలెన్స్ పెండింగ్ కేసులపై నివేదికను మూడు వారాల్లో ఇవ్వాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

## భారీ మార్పులు

సర్కార్ ఇవాళ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశంలో చెప్పినట్లుగానే గ్రామ, వార్డు సచివాలయాలతో పాటు అందులో పనిచేసే ఉద్యోగులను కూడా పలు కేటగిరీలుగా విభజించేలా కేబినెట్ నిర్ణయం తీసుకుంది. త్వరలో దీన్ని రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీల ద్వారా అమల్లోకి తెస్తారు. గతంలో అనాలోచితంగా ఏర్పాటు చేసిన సచివాలయాలు ప్రభావవంతంగా పనిచేయడం లేదనే ఆలోచన ఉన్నందున వాటిని మూడు కేటగిరీలుగా విభజించాలని కేబినెట్ నిర్ణయించిందని మంత్రి పార్థసారథి తెలిపారు. జనాభా ఆధారంగా సచివాలయాల్ని విభజిస్తారు. ప్రస్తుతం ఉన్న వార్డు, గ్రామ సచివాలయాల వ్యవస్థ అలాగే కొనసాగుతుంది. అయితే జనాభా ఆధారంగా వాటి విభజన, ఉద్యోగుల కేటాయింపు ఉంటుంది. 3500 కంటే ఎక్కువ జనాభా ఉంటే 8 మంది సిబ్బందితో ఓ కేటగిరీ సచివాలయంగా ఏర్పాటు చేస్తారు. 2500-3500 జనాభా ఉంటే ఏడుగురు సిబ్బందితో మరో కేటగిరీ సచివాలయంగా ఏర్పాటు చేస్తారు. 2500 కంటే జనాభా తక్కువగా ఉంటే ఆరుగురు సిబ్బందితో మరో కేటగిరీ సచివాలయం ఏర్పాటవుతుంది. అందులో పనిచేసే ఉద్యోగుల్ని సైతం మూడు వర్గాలుగా విభజిస్తారు. టెక్నికల్, మల్టీపర్పస్, యాస్పిరేషనల్ సెక్రటరీలుగా వీరిని విభజించాలని నిర్ణయించారు.

## ఏపీలో మళ్లీ భూముల సర్వే

రీసర్వే చేపడతామని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలో అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. గతంలో భూముల రీసర్వేపై తీవ్ర అభ్యంతరాలు వచ్చాయి. అయినా గత వైసీపీ ప్రభుత్వం కొనసాగించింది. ఇప్పుడు చంద్రబాబు సర్కార్ కూడా దీన్ని కొనసాగిస్తే చోటు చేసుకునే పరిణామాలపై ఉత్కంఠ నెలకొంది. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలోని 17 వేల గ్రామాలకు గానూ దాదాపు 7 వేల గ్రామాల్లో భూముల రీసర్వే పూర్తయింది. దీర్ఘకాలంగా ఉన్న భూ వివాదాల పరిష్కారానికి కేంద్రం ఆదేశాలతో చేపట్టిన ఈ రీసర్వే క్షేత్రస్థాయిలో పలు విమర్శలకు కారణమైంది. ఇందులో అధికారుల తప్పిదాలతో పాటు ప్రభుత్వం అనుసరించిన విధానాలు కూడా కారణంగా ఉన్నాయి. ఇదే అదనుగా అప్పట్లో కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీ జనంలోకి వెళ్లి భూముల రీసర్వేను ఆపాలంటూ ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తెచ్చాయి. అప్పట్లో దీనికి తోడు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలు కూడా దీనికి తోడైంది. ఈ రెండింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లిన కూటమి పార్టీలు తాము అధికారంలోకి వస్తే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తామని హామీ ఇచ్చాయి. అలాగే అధికారంలోకి రాగానే రద్దు కూడా చేశాయి. అయితే భూముల రీసర్వేను మాత్రం కొనసాగించక తప్పడం లేదు. కేంద్రం ఇప్పటికే ఈ సర్వేకు ప్రోత్సాహకంగా రూ.200 కోట్లు కూడా విడుదల చేసింది. దీంతో భూముల రీసర్వేను కొనసాగించక తప్పని పరిస్థితి చంద్రబాబు సర్కార్ కు ఎదురవుతోంది. అయితే క్షేత్రస్థాయిలో వివాదాలను ఇది పరిష్కరిస్తుందా లేక మరింత పెంచుతుందా అనేది తేలాల్సి ఉంది. మరోవైపు రాష్ట్రంలో భూముల రీసర్వే కొనసాగింపుకు వీలుగా ప్రభుత్వం ఇప్పటికే మార్గదర్శకాలు జారీ చేసింది. ముందుగా మండలానికి ఓ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని 200 నుంచి 250 ఎకరాల్లో రీ సర్వే చేయబోతున్నారు. ఇందులో ప్రైవేటు భూములతో పాటు ప్రభుత్వ భూములు, నీటి వనరులు ఉన్న భూములు, పోరంబోకు భూములు కొలిచి సరిహద్దు రాళ్లు నాటబోతున్నారు. సర్వేలో భాగంగా భూ యజమానులతో పాటు చుట్టుపక్కన భూముల యజమానులకూ నోటీసులు ఇస్తారు. రెవెన్యూ సదస్సులు ముగిశాక పూర్తిస్థాయిలో భూముల రీసర్వే ఉంటుంది.

## మీ రుణం తీర్చుకోలేను

పెద్ద కుటుంబంగా మారిందని పేర్కొన్నారు. పార్టీలో సభ్యులుగా చేరిన అందరికీ ధన్యవాదాలు చెప్పారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామగ్రామాన ఒక పండగలా నిర్వహిస్తూ.. ఊరూవాడా జై టిడిపి నినాదాలతో హోరెత్తించారని చెప్పుకొచ్చారు.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అండమాన్ తో సహా అనేక ప్రాంతాల్లో ఉన్న తెలుగువారు, వివిధ దేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐ లు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వాములు అయ్యారని లోకేష్ వివరించారు. ప్రాణం కంటే పార్టీ కోసం గత రికార్డులు తిరగరాస్తూ కోటి సభ్యత్వాలతో సరికొత్త చరిత్ర సృష్టించామంటూ లోకేష్ తన సంతోషాన్ని కార్యకర్తలతో పంచుకున్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కార్యకర్తలు, నాయకులు, సిబ్బందికి శుభాకాంక్షలు చెప్పారు. కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం, బలగంగా చెప్పిన లోకేష్..పసుపు జెండా అంటే మనకు ఒక ఎమోషన్ అంటూ జోష్ పెంచారు. పీక మీద కత్తి పెట్టి వేరే పార్టీ అధినేతకు జై కొడితే విడిచిపెడతామని చెప్పినా జై చంద్రబాబు, జై టిడిపి అంటూ ప్రాణత్యాగం చేసిన చంద్రయ్య తనకు ప్రతి క్షణం గుర్తొస్తారని లోకేష్ పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రత్యర్థులు ఉన్మాదుల్లా మీద పడు తుంటే మీసం మెలేసి, తొడకొట్టి జై చంద్రబాబు అన్న అంజిరెడ్డి తాత తెగువ తనకు నిత్యస్ఫూర్తి గా చెప్పుకొచ్చారు. వారే స్ఫూర్తి సార్వత్రిక ఎన్నికల్లో బూత్ ఏజెంట్ గా ఉండటానికి వీలు లేదని ప్రత్యర్థి మూకలు గొడ్డలి వేటు వేసినా రక్తపు గాయాలతోనే పోలింగ్ బూత్ లో కూర్చొని రిగ్గింగ్ అడ్డుకున్న ఉక్కు మహిళ మంజుల గారి ధైర్యం గురించి గుర్తుచేసుకున్న ప్రతిసారి తనకు గర్వంగా ఉంటుందన్నారు. ప్రాణం ఎక్కువా? పార్టీ ఎక్కువా? అంటే పార్టీనే ఎక్కువ అని జైకొట్టే చేతులు అనేకం ఉన్నాయన్నారు. ఏమి ఇచ్చినా, ఎన్ని జన్మలెత్తినా కార్యకర్తల రుణం తీర్చుకోలేనిదని లోకేష్ ఎమోషనల్ అయ్యారు. దేశం లో ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం టిడిపి కి మాత్రమే సొంతం. అలానే ఏ పార్టీ ఇవ్వని గౌరవం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఇస్తుందని చెప్పారు. కార్యకర్తల మనోభావాలను, అభిప్రాయాలను గౌరవించే ఒకే ఒక్క పార్టీ తెలుగుదేశం మాత్రమేనని లోకేష్ పేర్కొన్నారు.



సంక్రాంతి ఎఫెక్ట్..

## ఏపీలో రూ.400 కోట్ల మద్యం తాగేశారు !

**విశ్వం వాయిస్ న్యూస్:** ఏపీ రాష్ట్రంలో పండుగ 3 రోజుల్లో దాదాపు 400 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. సంక్రాంతి, కనుమ రోజుల్లో 150కోట్ల చొప్పున అమ్ముడైనట్లు తెలుస్తోంది. సాధారణ రోజుల్లో రోజుకు రూ.80కోట్ల సేల్ జరుగుతుండగా, ఈ 3 రోజుల్లో రూ.160కోట్లు అదనంగా అమ్ముడైంది. ఈనెల 10 నుంచి 15 వరకు 6.99 లక్షల కేసుల లిక్కర్, 2.29 కేసుల బీరు అమ్ముడైంది. గతంలో సంక్రాంతికి ఎప్పుడూ ఈ రేంజ్లో అమ్మకాలు జరగలేదని ఎక్సైజ్ వర్గాలు తెలిపాయి.



కొత్త రూల్..

## ఇక నుంచి ఆధార్ కార్డు ఉంటేనే.. సిమ్ కార్డ్

**ఇబ్రహీంపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రస్తుత రోజుల్లో సైబర్ మోసాలు పెరుగుతుండటంతో కొత్త సిమ్ కార్డుల జారీపై కేంద్రం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇక నుంచి ఆధార్ బేస్డ్ బయోమెట్రిక్ వెరిఫికేషన్ కచ్చితమని స్పష్టం చేసింది. ఇప్పటివరకు ఓటర్ ఐడీ, పాస్పోర్ట్ తదితర ప్రభుత్వ ఐడీలు ఉంటే కొత్త సిమ్ ఇచ్చేవారు. కానీ తాజా నిబంధన ప్రకారం ఇక నుంచి ఆధార్ వెరిఫై చేయించాల్సిందే. అంటే ఆధార్ లేనిదే సిమ్ కార్డు ఇవ్వరు.





## టోల్ గేట్ వద్ద రోడ్డు ప్రమాదం

### 108 సిబ్బంది సేవలు ప్రశంసనీయం



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** మండపేట టోల్ గేట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. అనపర్తికి చెందిన కె.వెంకటరెడ్డి అనే వ్యక్తి ఆలమూరు వైపు నుండి అనపర్తి వస్తుండగా టోల్ గేట్ వద్ద మోటార్ సైకిల్ అదుపు తప్పి డివైడర్ ను ఢీకొట్టింది. దీంతో వెంకటరెడ్డి ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం తో అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది క్షతగాత్రుడికి ప్రథమ చికిత్స చేసి మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలందించారు. ఈ ప్రమాదంలో గాయపడిన వ్యక్తి యెక్క 17,500 రూపాయల నగదు , సెల్ ఫోన్ లను గమనించిన 108 సిబ్బంది జాగ్రత్తగా భద్రపరిచి అతని కుమారుడికి అప్పగించారు.దీంతో 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఎం.రాజు, పైలట్ దుర్గా ప్రసాద్ లకు వెంకటరెడ్డి బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఉద్యోగ బాధ్యతతో పాటు నీతి నిజాయితీతో సేవ చేసిన సిబ్బంది ఇరువురికి హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు యరమాటి వెంకటరాజు, వైసిపి మైనార్టీ కన్వీనర్ గౌస్ మొహిద్దిన్ అభినందించారు.

## 20 నుంచి జాతీయ కుష్టువ్యాధి గుర్తింపు సర్వే

### - 20 నుంచి ఫిబ్రవరి 2 వరకూ ఇంటింటి సర్వే - సర్వే కార్యకర్తకు రూ.75 పారితోషికం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఈ నెల 20వ తేదీ నుంచి ఫిబ్రవరి 2 వరకూ 14 రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ కుష్టువ్యాధి గుర్తింపు సర్వే జరుగనుంది. కుష్టువ్యాధి "మైకోబాక్టీరియం లెప్రే" అనేది బ్యాక్టీరియా వల్ల కలిగే దీర్ఘకాలిక అంటు వ్యాధి. ఈ వ్యాధికి గురై చికిత్స పొందని రోగుల రోగి ముక్కు, నోటి నుండి తరచుగా వెలువడే దగ్గు, తుమ్ముల బిందువుల ద్వారా కుష్టువ్యాధి కారక మైకోబాక్టీరియం లెప్రే బ్యాక్టీరియా వెలువడుతూ ఉంటుంది. ఇలా బ్యాక్టీరియా వెలువడే రోగులకు ఇతరులు ఎవరైనా సన్నిహితంగా ఉన్నప్పుడు, తరచుగా సంప్రదిస్తున్న సందర్భాల్లోనూ ఇది మరింత మందికి అంటువ్యాధిలా వ్యాపిస్తుంది. ఎవరైనా పౌరుల్లో హైపోపిగ్మెంటెడ్, ఎరిథెమాటస్ మచ్చల అంత్య భాగాలపై ఖచ్చిత అనుభూతిని కోల్పోవడం, నరాల సంచలనాన్ని కోల్పోవడం, కండరాలు, నరాల బలహీనత, లేత రంగు, ఎరుపు రంగు మచ్చలు, శరీరంలో ఏదైనా భాగంలో స్పర్శను కోల్పోవడం, చర్మంపై వాపు, అరచేతులు, అరికాళ్లపై పుండ్లు, చేతులు, కాళ్ళు, కళ్ల వైకల్యం వంటి లక్షణాలు గనుక కనిపిస్తే వారిని కుష్టు వ్యాధికి గురైనట్టు ప్రాధమిక దశలో అనుమానిస్తారు. ఆ తదుపరి వారికి పూర్తి స్థాయి పరీక్షలను నిర్వహించిన అనంతరం వ్యాధిని నిర్ధారిస్తారు. ఈ వ్యాధి నిర్ధారణకే ఈ లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపె యిన్ (ఎల్.సి.డి.సి) సర్వేను ఈ రోజు నుంచి ప్రారంభిస్తున్నారు. ఇది సమాజంలోని పౌరులకు ప్రారంభ దశలో ఉండగానే కుష్టు వ్యాధిని గుర్తించడానికి ఒక ప్రత్యేక చొరవ కలిగిన ప్రభుత్వ సర్వే కార్యక్రమం. ఇది జాతీయ కుష్టువ్యాధి నివారణా పథకం (నేషనల్ లెప్రసీ ఎరాడికేషన్ ప్రోగ్రాం - ఎన్.ఎల్.ఇ.పి)లో అంతర్భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతటా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 20 తేది నుంచి ఫిబ్రవరి 2 వరకూ జరుగుతుంది. ఒక ఎంఎన్ఎస్, ఒక ఆశ (అక్రిడిటెడ్ సోషల్ హెల్త్ ఏక్టివిస్ట్), ఒక మేల్ వాలంటీరూ ఒక బృందంగా, అలా పలు బృందాలు ఏర్పడి గ్రామాలు, పట్టణాలు, నగరాల్లోని ఇంటింటినీ, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల వసతి గృహాలనూ సందర్శించి కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే సర్వేను సమర్ధవంతంగా నిర్వహిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లోనైతే ఆశ, మేల్ వాలంటీర్ కలిసి రోజుకు 15-20 ఇళ్ళను, అదే పట్టణ ప్రాంతాల్లోనైతే ఒక్కో బృందానికి 25-30 ఇళ్ళ చొప్పున సర్వే చేసి వ్యక్తుల వ్యాధి లక్షణాలను గుర్తించి నమోదు చేస్తారు. గతంలో ఈ వ్యాధికి చికిత్స పొందిన రోగుల వైకల్యం, పుండు వంటి వివరాలను సేకరించి, వైకల్య నివారణ, వైద్య పునరావాస ప్రయోజనం కోసం ఇంటింటి సర్వే శోధన కార్యకలాపాలను సర్వే సమయంలో టాలీ షీట్లో, ప్రత్యేక అనువర్తనంలో ఎఎన్ఎం, ఆశ, మేల్ వాలంటీర్లు నమోదు చేయాలి. సందర్శించిన అన్ని ఇళ్లలో ఏ ఇంటిలో ఐతే వ్యాధి అనుమానితులను గుర్తిస్తారో ఆ ఇంటిపై సుద్ద ముక్కతో రాసి(హౌస్ మార్కింగ్)ను గుర్తించాలి. ఆశా కార్యకర్తలు స్త్రీలను, మగ వాలంటీర్లు మగ వారిని వారి గోప్యతను కాపాడుతూ బాగా వెలుతురు ఉన్న గదిలోనూ, బహిరంగ ప్రదేశాల్లోనూ పరీక్షిస్తారు. ఈ విధంగా ఆశాలకు ముందుగా కేటాయించిన గృహాలను మొత్తం 14 రోజుల్లోనూ సర్వేను పూర్తి చేస్తారు. ఈ ఎల్.సి.డి.సి. సర్వే బృందాలపై సర్వే సమయంలో ప్రభుత్వ వైద్యుల మార్గదర్శకత్వంలో ఆశాలు అందరూ సందర్శించి, సర్వే చేసిన ఇళ్ళలో ప్రతి రోజూ కనీసం 5 ఇళ్లను గుర్తించి యాదృచ్ఛికంగా ప్రభుత్వ వైద్యులు, సూపర్వైజర్లు, మేల్, ఫిమేల్ ఎంపీహెచ్ఎలు, సీహెచ్ఓ, పీహెచ్ఎన్ లు కూడా శోధన బృందంగా సందర్శించి పరిశీలిస్తారు. దస్త్రాలను పూరించడం ద్వారా తనిఖీ చేస్తారు.

కోరంగి అభయారణ్యంలో

## పర్యాటకుల సందడి



**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్లరేవు మండల పరిధి కోరంగి అభయారణ్యం పర్యాటకులతో కిక్కిరిసింది. సంక్రాంతి సందర్భంగా ప్రభుత్వ విద్యా సంస్థలకు సెలవులు మంజూరు చేయడంతో విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి అభయారణ్యంలో పర్యటనకు అత్యధికంగా వచ్చారు. సంక్రాంతి సందడి ముగియగానే కోరంగి అభయారణ్యం పర్యాటకుల తో నిండింది. పండుగ సందర్భంగా బంధువులు ఇంటికి వచ్చిన పలువురు పర్యాటక కేంద్రాన్ని సందర్శించడంతో చొల్లంగి పర్యాటక కేంద్రం తిరునాళ్లలా తలపించింది. దీంతో ఇక్కడ సందడి వాతావరణం నెలకొంది. సందర్శనకు వచ్చే పర్యాటకుల వాహనాల కోసం అటవీ శాఖ ప్రత్యేకంగా పార్కింగ్ సదుపాయం కల్పించింది. చొల్లంగి పర్యాటక కేంద్రం వద్ద ఐ లవ్ కోరంగి అని ఏర్పాటు చేసిన సింబల్ ప్రత్యేక ఆకర్షణగా నిలి చింది. సింబల్ వద్ద పలువురు పర్యాటకులు సెల్ఫీలు దిగడానికి ఎగబడ్డారు.

కర్ణాటకలోని బీదర్లో

## దోపిడీకి పాల్పడ్డ ఇద్దరు దుండగులు

### - ఏటీఎంలోకి డబ్బులు నింపుతున్న సిబ్బందిపై కాల్పులు జరిపి 93 లక్షలతో పరార్



**బీదర్:** నేరుగా బీదర్ నుండి హైదరాబాద్ వచ్చిన దుండగులు . మధ్యాహ్నం 3:30 గంటల ప్రాంతంలో అఫ్జల్గంజ్ లోని రోషన్ ట్రావెల్స్కు చేరుకున్న నిందితులు. హైదరాబాద్ నుండి చత్తిస్గడ్ లోని రాయపూర్ కి వెళ్లేందుకు టికెట్లు బుక్ చేసుకున్న ఇద్దరు దుండగులు . 7:30 గంటలకు అఫ్జల్గంజ్ నుండి రాయపూర్ కు బయలుదేరనున్న బస్సు. బస్సులోకి ప్రయాణికు లను అనుమతించిన తర్వాత వారి లగేజీలను తనిఖీ చేస్తున్న టికెట్ మేనేజర్ జహంగీర్ . అదే సమయంలో నిందితుల బ్యాగులను తనిఖీ చేయడానికి ప్రయత్నించగా అడ్డుకున్న దుండగు లు. దుండగుల వెనక సీట్ లో ఓ కేసులో భాగంగా హైదరాబాద్ వచ్చిన బీదర్ పోలీసులు.. తాము పోలీసులమని తమ బ్యాగ్ తనిఖీ చేయాల్సిన అవసరం లేదంటూ చెప్పిన పోలీసులు. ఆ విషయాన్ని విని బీదర్ పోలీసులు తమ కోసమే వచ్చారంటూ భావించిన దుండగులు. అదే సమయంలో దుండగుల బ్యాగ్ తనిఖీ చేయాలని పట్టుబట్టిన జహంగీర్. జహంగీర్ కు 50 వేల రూపాయలు ఇచ్చి తమ బ్యాగ్ తనిఖీ చేయొద్దు అంటూ మభ్యపెట్టే ప్రయత్నం చేసిన నిందితులు. వారి ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండడంతో కిందకు దిగాలంటూ హెచ్చరించి న జహంగీర్. దీంతో వారు బ్యాగులతో పాటు కిందకు దిగగా పోలీసుల భయంతో తప్పించుకోవ డానికి జహంగీర్ పై కాల్పులు. సుమారు నాలుగు నుండి ఐదు రౌండ్లు కాల్పులు జరిపిన నిందితులు కాల్పులు జరిపి డబ్బుతోపాటు అక్కడి నుండి పరారైన నిందితులు. జహంగీర్ పొట్ట కాలుభాగంలోకి దూసుకు వెళ్లిన బుల్లెట్. సుమారు 200 మీటర్లు ప్రాణ భయంతో పరుగులు తీసి రోషన్ ట్రావెల్స్ వద్దకు చేరుకున్న జహంగీర్. అక్కడే కుప్పకూలిపోవడంతో ఉస్మానియా ఆసుపత్రికి జహంగీర్ను తరలించిన రోషన్ ట్రావెల్స్ యాజమాన్యం. అనంతరం సమాచారం అందుకుని ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు. ఘటనా స్థలంలో క్లూస్ సేకరించిన క్లూస్ టీమ్, ఫింగర్ ప్రింట్ సిబ్బంది. పరారైన నిందితుల కోసం కొనసాగుతున్న అఫ్జల్గంజ్ పోలీసుల వేట.

ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

## ఘనంగా చేపట్టాలి

### - ఎమ్మెల్యే సత్యప్రభ




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మాజీ ముఖ్య మంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నంద మూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించాలని ప్రత్తి పాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పార్టీ శ్రేణులను ఆదేశించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి నాలుగు మండలాల్లోనూ ఉదయం 9 గంటలకే ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలనీ, కార్యక్రమాల్లో నాలుగు మండలాలకు చెందిన తెలుగు దేశం పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొనాలని ఆమె ఆదేశించారు. ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద వర్ధంతి వేడుకలు నిర్వహించాలని, అనంతరం స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేయాలని నిర్దేశించారు. ప్రత్తిపాడులో తెలుగు దేశం పార్టీ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో దోమ తెరలను పంపిణీ చేయాలని సూచించారు. శంఖవరం మండలం అన్నవరం, మండల కేంద్రం రౌతులపూడిలోని ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో దుప్పట్లను పంపిణీ చేయాలని సూచించారు.

దేశంలోనే అత్యంత పరిశుభ్రతా

## రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లక్ష్యం

### - నేటి నుంచి 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' కార్యక్రమం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్' కార్యక్రమ కార్యాచరణను చేపట్టాల ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజ యానంద్ ఆదేశాలు జారీ చేశారని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం ఎంపీడీవో ఎస్.ఎస్.శర్మ వెల్లడిం చారు. దేశంలోనే అత్యంత పరిశుభ్రత కలిగిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పని చేయాలని ఆయన సూచనలు జారీ చేశారని పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఎంపీడీవో ఓ పత్రికా ప్రకటనను విడుదల చేసారు. దీనిని ప్రతి నెలలో ప్రతీ మూడో శనివారం నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి నెలకో థీమ్ తో 12 మాసాలకు 12 అంశాలతో కూడిన కార్యక్రమ నిర్వహణకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణ యించింది అన్నారు. రాష్ట్ర స్వచ్ఛత కార్యక్ర మాన్ని జనవరి 18 న కడప జిల్లా మైదుకూరులో సీఎం చంద్రబాబు ప్రారంభించారని ఎంపీడీవో వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకూ భాగస్వామ్యులు కావాలని ప్రభుత్వం అందరికీ పిలుపును ఇచ్చిం ది అన్నారు. శంఖవరం మండల పరిధిలోని అందరు మండల లెవెల్ అధికారులు, సంబందిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఇతర గ్రామ అధికారులు ప్రజా ప్రతినిధులతో సమన్వయ పరచుకొని సదరు కార్యక్రమమును నిర్వహించ వలసినదిగా మండల, పంచాయతీ అధికారులను ఎంపీడీవో శర్మ ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి నెల మూడవ శనివారం ఉదయం 7 గంటలకు ప్రారంభించవలెను. ప్రారంభం, నిర్వహించిన కార్యక్రమ వివరాలను ప్రతి విభాగమునకు సంబందించిన శాఖాధికా రులు ఫోటోలు అప్లోడ్ చేయవలసిందిగా కూడా ఆయన ఆదేశించారు. ఈ మేరకు కాకినాడ జిల్లా ప్రతీ పంచాయతీలో నిర్వహణా ఏర్పాట్లు చురుగ్గా జరుగు తున్నాయి.

## మహిళలు చిన్నారులకు సంక్రాంతి పండుగ పోటీలు



**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈ మల్లవరంలో మహిళలు చిన్నారులకు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మహిళలకు రంగవల్లులు చిన్నారులకు మ్యూజికల్ చైర్ పోటీలు రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ (బాబి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముగ్గులపోటీలలో మొదటి మూడు బహుమతులను పి రజిని, వైవివి లక్ష్మి, జి విమల మొదటి మూడు బహుమతులను దక్కించుకున్నారు. మ్యూజికల్ చైర్స్ పోటీలో పి వసుధ, జె హర్షిత, సిహెచ్ బాల ధనశ్రీ మొదటి మూడు బహుమతులను వరుసగా గెలుపొందారు. ధూళిపూడి బాబి ఆధ్వర్యంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ మోడీ లక్ష్మణరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉంగరాల వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు ముత్యాల జయలక్ష్మి పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ధూళిపూడి సుభ, దున్న సుబ్రహ్మణ్యం, విల్ల సత్యనారాయణ స్థానిక నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మంత్రి కొలుసు పార్థసారథి



**కనుమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర గృహనిర్మాణం,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారధి విజయవాడ – మచిలీపట్నం జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో గాయపడిన వారిని మంత్రి వాహనంలో ఆసుపత్రికీ పంపించి తన మానవత్వాన్ని చూపించారు. ఈరోజు పార్థసారథి నివాసం నుండి బయలుదేరి మంత్రివర్గ సమావేశానికి వెళ్తుండగా పమిడిముక్కల మండలం కనుమూరు దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని మంత్రి చూసి తన కాన్వాయిని ఆపి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. వెంటనే తన కాన్వాయిలోని వాహనాన్ని పంపించి హాస్పటిల్ కు తీసుకొని వెళ్ళి వైద్యం చేయించమని తన సిబ్బందిని ఆదేశించారు. వైద్యుల తో మాట్లాడి ప్రమాదానికి గురి అయిన వారిని మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

# దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో పేదవారికి సహాయం



**కొవ్వూరు, విశ్వం వాయిస్ న్యూస్:** దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో పేదవారి మధ్యలో హేమంత్ పుట్టినరోజు వేడుకలు ఈ సంధర్భంగా 100 మందికి పేదవారికి అరిసెలు, చల్ల గులాబీ పువ్వులు తినుబండారాలు అందించడం జరిగింది.కొవ్వూరు గోష్పాద శాతం దగ్గర ఉన్న పేదవారికి, రాజమండ్రి పుష్కర్ ఘాట్ దగ్గర ఉన్న పేదవారికి, బొమ్మూరు ప్రాంతంలో వున్న రూతు వృద్ధుల ఆశ్రమానికి మరియు గుడ్ కేర్ హెల్పింగ్ సొసైటీ వృద్ధుల ఆశ్రమంలో అందించారు.ఈ కార్యక్రమంలో దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ టీం సభ్యులు ప్రత్తిపాటి నాగరాజు, ప్రభాస్, కిషోర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబెద్నగో మాట్లాడుతూ మీ పుట్టినరోజు, పెళ్లిరోజు ఏ ఇతర సందర్భంగా అయి న పేదవారికి సహాయం చేసే వారు మమ్ములను 9391089381 సంప్రదించండి అని అన్నారు.

# సజ్జాపురం సబ్ రిజిస్టర్ కార్యాలయం 2024 నాటికి ఆదాయం 20.77 కోట్లు.

## సమస్యలు ఏమైనా ఉన్నా నేరుగా సంప్రదించండి. - సబ్ రిజిస్ట్రార్ ఏ.వి. కృష్ణంరాజు.




**పశ్చిమగోదావరి జిల్లా, విశ్వం వాయిస్ న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా సజ్జాపురం సబ్ రిజిస్టర్ వారి కార్యాలయం ద్వారా 2024 డిసెంబర్ నాటికి 20.77 కోట్లు ఆదాయం వచ్చిందని, 61.50 శాతం లక్ష్యాన్ని సాధించామని సబ్ రిజిస్ట్రార్ ఏ.వీ. కృష్ణంరాజు తెలిపారు. రిజిస్ట్రేషన్ విషయమై ఏమైనా సందేహాలు ఉన్న యెడల ప్రజలు నేరుగా సబ్ రిజిస్ట్రార్ వారిని గాని, మే ఐ హెల్ప్ యు కౌంటర్ నందు సీనియర్ సహాయకులును గాని సంప్రదించవచ్చునని సబ్ రిజిస్ట్రార్ ఏ.వి కృష్ణంరాజు తెలిపారు.





శనివారం/18/జనవరి/2025
www.viswamvoice.com
తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్
విశ్వంవాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

# సీతానగరం మండలంలో రెచ్చిపోయిన పందెంరాయుళ్లు

## మూడు రోజుల్లో చేతులు మారిన కోట్ల రూపాయలు





**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా రాజా నగరం నియోజకవర్గం సీతానగరం మండలంలో సంక్రాంతి సందడిని పురస్కరించుకుని పండుగ మూడు రోజులు కోళ్ళ కత్తులు దూస్తే కోట్ల రూపాయల్లో పందేలు సాగాయి. కోడిపందేలకు తోడు గుండాట, పేకాట, కోత ముక్క వంటి జూద క్రీడల్లో పెద్ద కొండేపూడి,చిన్న కొండేపూడి, రఘుదేవపురం,ఉండేశ్వరపురం, నాగంపల్లి వంటి పలు గ్రామాల్లో కోట్ల రూపాయలు చేతులు మారాయి. మద్యం పరవళ్లు,మాంసాహార విందులతో ప్రతి బరి వద్ద పందెంరాయుళ్లు రెచ్చిపోయారు. పండగ మూడో రోజు రాత్రి 12 గంటలు దాటినా కోళ్ళ కాలు దువ్వితే పందెంరాయుళ్లు నోట్ల కట్టలు పారబోశారు. రాత్రి పూట కూడా ఫ్లడ్? లైట్ల వెలుగులు, గెలుపోటములపై అనుమా నాల్లేకుండా టీవీ రీప్లేలు, జనాన్ని నియం త్రించేందుకు బౌన్సర్లు,మద్యం పరవళ్ళు, మాంసాహార విందులతో ప్రతి బరి వద్ద మూడు రోజులు పండగే అన్నట్లు సాగింది. పెద్దబరి, చిన్నబరి అనే తేడా లేకుండా కోడిపందేలు, జూద క్రీడలు జోరుగా సాగాయి.రాజకీయ ప్రముఖులతో పాటు దేశ విదేశాల నుంచి అనేక మంది ఈ పందేలకు తరలివచ్చారు. మహిళల కోసం ప్రత్యేకంగా గ్యాలరీలు ఏర్పాటు చేశారు.

3 రోజుల పాటు సాగిన కోడి పందేలకు ఆటంకం లేకుండా కూటమి నాయకులు బౌన్సర్లును,పందాలకు చెందిన వాలంటీర్లను వినియోగించారు. అన్ని చోట్ల అధికార పార్టీ నేతలే స్వయంగా రంగంలోకి దిగారు. మండల స్థాయి నేతలు పందాలను పర్యవేక్షించారు. మూడు రోజులపాటు కత్తులు కట్టిన కోళ్ళతో కోడిపందాలు,గుండాట,కోత ఆట తదితర అన్ని రకాల జూదాలకు తెర లేపారు. న్యాయస్థానం ఉత్తర్వులతో పోలీసులు ఎంతగా హెచ్చరించినా రాజకీయ ప్రోద్భలంతో చేతులెత్తేసే పరిస్థితి ఏర్పడింది. ఆర్భాటపు ప్రకటనలు, ఆడంబర ప్రచారాలు సాగించినప్పటికీ ఆఖరి నిమిషంలో పోలీసులు ప్రేక్షకపాత్ర వహించక తప్పలేదు. వేలమంది కోడిపందాలు ఆడినా చిన్నపాటి బైండ్ఓవర్ కేసులతో పోలీసులు సరిపెట్టుకున్నారు. కోర్టుల ఆంక్షలు,పోలీసుల అదేశాలన్ని బేఖాతర య్యాయని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. బరులు నిర్వహణ పేరుతో అధికార పార్టీ నేతలు భారీగా ముడుపులు దక్కించుకున్నారన్న ప్రచారం జరుగుతోంది. గుండాట నిర్వహణకు వేసిన వేలం పాటల్లో అధిక మొత్తాలను ఆ పార్టీ నేతలు ఖాతాల్లోకి తరలించినట్లు తెలిసింది. ఒకవైపు పందెం నిర్వాహకులను సంతోషపరచడం, మరో వైపు తమ పార్టీ నేతలకు ఆర్థిక ప్రయోజనం నెరవేరుతుండడంతో అధికార పార్టీ పెద్దలు అన్ని రకాలుగా అవకాశాలు కల్పించినట్లు సమాచారం. అయితే కోడి పందాల జోరు మాత్రం పలువురు సామాన్యుల జేబులను కాళీ చేసింది. జూదాల కారణంగా పండుగ సంతోషాన్ని కూడా దూరం చేస్తున్నట్లు కన్పించింది. యువత, మహిళల్ని కూడా పందేలు, జూదాలకు దగ్గర చేస్తుండడం ఆందోళనకరంగా కనిపించింది. బోగి,సంక్రాంతి, కనుమ మూడు రోజుల్లో ఒక్కో బరిలో సగటున లక్షల్లో పందాలు, గుండాట జరిగినట్టు పలువురు అంచనా వేస్తున్నారు. కొన్ని చోట్ల విజేతలకు నిర్వాహకులు బుల్లెట్లను బహుమతులుగా అందజేశారు. ఇంత జరుగుతున్నప్పటికే నియోజకవర్గంలో పోలీసులు కన్నెత్తి కూడా చూడని పరిస్థితి. భారీ ఎత్తున ముడుపులు చెల్లింపులు జరిగినట్లుగా ఆ నోటా.. ఆ నోటా.. బలంగానే వినిపిస్తున్నాయి.

# అవును వాళ్ళిద్దరూ ఇష్టపడ్డారు

## - వృద్ధులను ఒకటి చేసిన స్వర్ణాంధ్ర






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
ఆమెకు 68, అతనికి 64 ఒకరినొకరు ఇష్టపడ్డారు.ఒక్కటి గా అవ్వాలనుకున్నారు. ఆశ్రమవాసం పోతుందేమోనన్న భయంతోనూ, వయసు రీత్యా చెప్పడానికి సంకోసిస్తూ రోజులు గడుపుతుండగా ఎట్టకేలకు ఆశ్రమ నిర్వాహకుల చొరవతో వృద్ధులే పెళ్లి పెద్దలుగా ఆ ఇద్దరినీ ఒకటి చేసిన ఘటన ఆ వృద్ధుల జీవితంలో మలి సంధ్యలో మనువు నాంది పలికింది.ఎక్కడ ఎప్పుడు అని వివరాల్లోకి వెళితే రాజమహేంద్రవరం నగరంలోని లాలాచెరువు ప్రాంతంలో గల స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో ఆశ్రమ జీవితం గడుపుతున్న కడప జిల్లా పెనగలూరు మండలం కమ్మలకుంటకు చెందిన గొజ్జల రాములమ్మ వయస్సు 68 రాజమహేంద్రవరం నారాయణపురం రెండో వీధికి చెందిన మడగల మూర్తి వయసు 64 ఇద్దరూ స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో ఉంటున్నారు .అక్కడ జరిగే కార్యక్రమంలో చురుకుగా ఉంటూ సమస్త కార్యకలాపాలకు చేదోడువాదోడు ఉండడం ,అందరితో సఖ్యతగా ఉంటూ మంచి వారిగా గుర్తింపు పొందారు .రెండు సంవత్సరాలుగా స్వర్ణాంధ్రలో ఆశ్రమం పొందుతున్న రాములమ్మ మడగల మూర్తి ఇద్దరు ఒకరినొకరు ఇష్టపడ్డామని మాకు కుటుంబ సభ్యులు ఎవరూ లేరని బంధుమిత్రులెవరూ ఆదరించలేదని స్వర్ణాంధ్ర లేకపోతే తమ జీవితాలే లేవని బో రుణ విలపిస్తూ చెప్పారు .అయితే మూర్తి అనారోగ్యం రీత్యా పక్షవాతంతో బాధపడుతూ ఎవరో ఒకరి మీద ఆధారపడుతూ ఉంటున్నాడు. రాములమ్మ సహాయంతో స్వర్ణాంధ్ర కల్పించిన సదుపాయాలతో మూర్తి ఆరోగ్యం కోరుకుంది.దీనితో తనకు సేవలు అందించిన రాములమ్మకు తోడుగా ఉండాలనే ప్రతిపాదన చేశాడని నాకు ఎవరూ లేరు కాబట్టి మూర్తికి తోడుగా ఉండాలని అనుకుంటున్నట్లు నిర్వాహకులు రాంబాబుకి రాములమ్మ తెలిపింది.దీనితో రాంబాబు సమస్త పెద్దలు ,అక్కడ ఉన్న వృద్ధులతో, సిబ్బంది తోను చర్చించి వారి ఇరువురికి దండలు మార్పించి ఒకరికొకరు తోడు నీడగా ఉండాలని సూచించారు .ఈ సందర్భంగా వారిద్దరికీ నూతన దుస్తులను స్వర్ణాంధ్ర తరఫున రాంబాబు బహుకరించారు.కేకు కట్ చేసి వృద్ధులకు మిఠాయిలు ,రిటన్ గిఫ్ట్ గా అందరికీ తువాళ్లు పంపిణీ చేయించారు.ఈ సంఘటన వృద్ధుల అందరూ ఎంతో ఆనందం వ్యక్తం చేసి వారి ఇరువురిని అక్షంతలు వేసి దీవించారు.మూర్తి రాములమ్మ తమ జన్మంతా స్వర్ణాంధ్ర సేవకు అంకితం చేస్తామని తమను ఆదరించి చేరదీసి ఒకరికొకరు తోడుగా ఉండేలా అవకాశం కల్పించిన నిర్వాహకులు రాంబాబుకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర సిబ్బంది హరికృష్ణ, మీరా కుమారి, కొండలరావు హరి ప్రసాద్ ,దివ్య, హరే రామ్, కుట్టు మగ్గం శిక్షణ విద్యార్థులు వృద్ధులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మెడికల్ షాపుల్లో నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు

## కొనుగోలు చేసిన మందులకు బిల్లులు ఇవ్వని పరిస్థితి.

## డాక్టర్ చీటీ లేకుండా పెద్ద ఎత్తున విక్రయాలు

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** మనుషుల ప్రాణాలకు విలువ లేకుండా పోయింది. ప్రజలకు అత్యంత ముఖ్యమైన మందులు (ఔషధాలు) విక్రయించే వ్యాపారులను ప్రభుత్వం, అధికారులు పట్టించుకోని పరిస్థితి నెలకొంది. మండలంలోని మెడికల్ షాపుల్లో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే యథేచ్ఛగా మందుల విక్రయాలు, అక్రమ వ్యాపారాలు సాగిస్తున్నారు. ఫార్మసిస్టులుఉండరు.అనుమతులు ఒకరి పేరుపై ఉంటే మందులు ఇచ్చేవారు మరొకరు. రోగం పేరు చెబితే చాలు వాళ్లే డాక్టర్లుగా మారి పరిమితికి మించిన మందుల ఇస్తూ వైద్యం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలతో మెడికల్ నిర్వాహకులు చెలగాటమాడుతున్నారు. పట్టించుకోవాల్సిన వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు,డ్రగ్ ఇన్స్పెక్టర్లు తనిఖీలు నిర్వహించకుండా నిద్రావస్థలో ఉన్నారనేది ప్రజల్లో వస్తున్న ఆరోపణలు. నిషేధిత మందులను సైతం యథేచ్ఛగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు వాపోతున్నారు. గ్రామాల్లో వచ్చి, రానీ వైద్యంతో ఆర్ఎంపీ డాక్టర్లు పరిమితికి మించి హైడోస్ ఇస్తూ రోగుల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారనేది ప్రజల్లో వ్యక్తమవుతున్న మాట. ప్రభుత్వ ఆసుపత్రుల్లో చూపించుకుందామంటే మధ్యాహ్నం రెండు గంటల తర్వాత నిర్మానుష్యంగా దర్శనమిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం. ప్రైవేటు డాక్టర్లను ఆశ్రయించి డబ్బులు ఖర్చు పెట్టుకోవాలో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ప్రాణాలు పోగొట్టుకోవాలో అయోమయంలో ప్రజల పరిస్థితి ఆందోళనగా ఉంది.

ఇలాంటి అరాచ కాలు అరికట్టడానికి ఎన్ని వార్త కథనాలు ప్రచురించినప్ప టికీని అధికారుల్లో స్పందన రావడంలేదని, తూతూ మంత్రంగానే తనిఖీలు నిర్వహించి చేతులు దులిపేసుకుంటున్నారని స్థానికులు వాపోతున్నారు.

# రాష్ట్రమంతా కోడిపందేలు, పేకాట,గుండాట వంటి జూదాలు




- చంద్రబాబు చెప్పే దానికి చేసే దానికి పొంతన ఉండదు
- పవన్ కళ్యాణ్ కి చిత్తశుద్ధి ఉంటె ఎమ్మెల్యేను సస్పెండ్ చేయాలి
- సూపర్ సిక్స్ పథకాల పేరిట ప్రజలను వంచించారు.
- సంక్రాంతికి ప్రజల చేతిలో డబ్బుల్లేక వెలవెలబోయిన మార్కెట్లు
- ఏరులై పారిన మద్యం..గతంలో ఎన్నడూలేని రీతిలో రికార్డు స్థాయి అమ్మకాలు
- రాజానగరం నియోజకవర్గంలో కోడి పందాల బరుల పేరిట ఎమ్మెల్యే కలెక్షన్
- రాష్ట్రంలోని బడుల కేంద్రంగా జూదాలతో పేట్రేగిపోయారు
- కార్మికులకు తగిన వేతనం ఇచ్చేలా ఒప్పందం ఉండాల్సిందే
- ప్రెస్ మీట్ లో జక్కంపూడి రాజా విమర్శలు

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గడిచిన సాధారణ ఎన్నికల్లో కూడా ఇచ్చిన హామీలను ఏమాత్రం నెరవేర్చకుండా డైవర్షన్ పాలిటిక్స్ నడుపుతున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు, రాజానగరం మాజీ శాసన సభ్యులు జక్కంపూడి రాజా విమర్శించారు. శుక్రవారం ఉదయం స్థానిక గణేష్ చౌక్ లోని దిరాజమండ్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ చెప్పేదానికి చేసేదానికి పొంతన లేకుండా ఉండడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నైజమని మరోసారి రుజువైందన్నారు. సూపర్ సిక్స్ అమలు చేస్తామంటూ హామీలు ఇచ్చారని,సంపద సృష్టిస్తామని నమ్మబలికారని,భవిష్యత్ గ్యారంటీ అంటూ గొప్పలు చెప్పారని,ఎనిమిది నెలలు గడిచినా ఏ ఒక్కటి అమలు కాలేదని విమర్శించారు.జగనన్న ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేసిందని ఆయన గుర్తుచేశారు.అమ్మఒడి, విద్యాదీవెన, విద్యా వసతి, ఆసరా వంటి పథకాల ద్వారా ప్రజలకు డబ్బులు జమచేసారని, ముఖ్యంగా అమ్మఒడి వంటి పథకాలతో వచ్చిన డబ్బులతో పిల్లలకు బట్టలు తీసి,సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకునేవారని జక్కంపూడి రాజా వివరించారు.అయితే ఇది తట్టుకోలేని చంద్రబాబు రాష్ట్రం మరో శ్రీలంకగా మారి పోతుందని, బీహార్ గా మారిందని ఇష్టం వచ్చినట్లు జగన్ మీద,వైసిపి మీద అబద్ధాలు ప్రచారం చేసి, తాము అధికారంలోకి వస్తే ఇంకా ఎక్కువ ఇస్తామని నమ్మబలికారని ఆయన విమర్శించారు. ఎంతమంది పిల్లలుంటే అంత మందికి అమ్మఒడి ఇస్తామని చెప్పి ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రజలకు పథకాలు అమలు చేయకపోవడం వలన సామాన్య ప్రజలకు డబ్బుల్లేకుండా పోయాయని, ఫలితంగా ఒకప్పుడు కళకళ లాడిన మార్కెట్లు ఇప్పుడు వెలవెలబోయాయని జక్కంపూడి రాజా వాపోయారు. ఏ ఒక్క షాపులో కూడా గిరాకీ లేకుండా పోయిందన్నారు.పైగా సంక్రాంతి పండగకు గతంలో ఎన్నడూ లేని రీతిలో రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో కోడిపందేలు, పేకాట, గుండాట,వంటి జూద శిబిరాలు ఏర్పాటుచేసి కూటమి నాయకులు ప్రజల దగ్గర నుంచి డబ్బులు దోచేశారని ఆయన ఆరోపించారు. గుండాటలో డబ్బులు పోగొట్టుకుని ఒక యువకుడు ఆత్మహత్యకు పాల్పడితే, కోడిపందేల్లో డబ్బులు ఇవ్వలేదని మరో యువకుడు పీక కోసుకున్నాడని ఆయన సాక్షా ఆధారాలతో ప్రస్తావిస్తూ,ఇదేనా కూటమి పాలన అని నిలదీశారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో దాదాపు 2వేల బరులు ఏర్పాటుచేస్తే,అందులో 400వరకు బడులనే కేంద్రంగా చేసుకుని జూదాలు నడిపారని ఆయన ధ్వజమెత్తారు. ఇక మద్యం ఏరులై పాటిందని, చరిత్రలో ఎన్నడూలేని విధంగా 400కోట్ల రూపాయలు ఈ సంక్రాంతికి మద్యం అమ్మకాలు సాగినట్లు తెలుగుదేశం పార్టీకి కొమ్ముకాసే పత్రికలోనే వచ్చిందని జక్కంపూడి రాజా సదరు పత్రిక వార్తను చదివి విన్పించారు.సంపద సృష్టి అంటే ఇదేనాఅని ప్రశ్నించారు.బరుల దగ్గర పోలీసులను పక్కకు గెంటేయడం, తోసెయ్యడం వంటివి చూస్తుంటే, అసలు లా అర్డర్ ఉందా అని ఆయన నిలదీశారు. రాజానగరం నియోజక వర్గంలో ఇసుక, మద్యం దందాలు పెరిగిపోయాయని,ఇక సంక్రాంతికి అయితే అన్నిచోట్లా బరులు ఏర్పాటుచేసి,ఒక్కొక్కడు రూ 10లక్షల నుంచి కోటి రూపాయల వరకు వేలం పెట్టి మరీ వసూలు చేయడం ద్వారా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ రూ 10కోట్లు దండుకున్నారని జక్కంపూడి రాజా తీవ్రంగా ఆరోపించారు. ఎన్నికల్లో ఖర్చు పెట్టిన సొమ్ము వసూలు చేసుకోవాలి కదా అని చెబుతున్నట్లు తెలుస్తోందని ఆయన వాపోయారు. రాజానగరంలో ఎప్పుడు లేని విధం గా డ్రగ్స్,రేవు పార్టీలు, జూదాలు జరిగాయని అనకాపల్లిలో పట్టుకున్న గంజాయి మూలాలు కాపవరంలో జనసేన నాయకుడు దగ్గర మూలాలు వున్నయన్నారు. వి.ఆర్.ఓ పోస్టు మొదలుకుని సి.ఐ పోస్టు వరకు డబ్బులు వసూలు చేయడం వలన అన్ని ఆఫీసుల్లో పనికి ఇంత అనేరీతిలో నడుస్తోందని ఆయన విమర్శించారు. పెనమలూరులో బరుల దగ్గర జనసేన జెండాలు ప్రదర్శించారన్న సాకుతో ఒకర్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసారని, అయితే పవన్ కళ్యాణ్ కి నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రమంతా సాగిన బరుల వ్యవహారం లో టీడీపీ,జనసేన నేతల తీరుకు ఏమిచర్యలు తీసుకుంటారని జక్కంపూడి రాజా ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ కి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ముందుగా రాజానగరం ఎమ్మెల్యేను సస్పెండ్ చేయాలని,అలాగే కూటమి నుంచి బయటకు రావాలని ఆయన డిమాండ్ చేసారు. పేపరుమిల్లు కార్మికులకు న్యాయం చేయాలని జక్కంపూడి రాజా డిమాండ్ చేసారు. గతంలో చేసిన వేతన ఒప్పందం కంటే తక్కువ చేస్తామనడం సమంజసం కాదన్నారు. ప్రవీణ్ చౌదరి అనే వ్యక్తి ఒక బ్రోకర్ అని ఆయన తీవ్రంగా ఆరోపించారు. అతడి కారణంగానే కార్మికులకు అన్యాయం జరిగిందన్నారు. నిజానికి తమ పార్టీ అధికారంలో ఉండగానే కార్మికులకు వేతన ఒప్పందం జరిగి ఉండాల్సిందని,అంతర్గత రాజకీయాల వలన కుదరనందుకు బాధగానే ఉందని ఆయన అన్నారు. గోరంట్ల బుచ్చయ్య చౌదరి డైరెక్షన్ లో ప్రవీణ్ చౌదరి నడిచేవాడని ఆయన అన్నారు.అయితే కార్మికులకు చేసిన అన్యాయం నేపథ్యంలో అరెస్టు నుంచి తప్పించుకోడానికి వైసిపిని ఆశ్రయించాలని ప్రవీణ్ చౌదరి ప్రయత్నం చేయడంతో, తాము ఒప్పుకోలేదని ఆయన చెప్పారు. దాంతో వేరే మార్గం ద్వారా పార్టీలోకి వచ్చాడన్నారు. పేపరుమిల్లుకార్మికులతో తన తండ్రి స్వర్గీయ జక్కంపూడి రామ్మోహన రావు కు గల అనుబంధం, కారణంగానే కార్మికుల న్యాయమైన కోర్కెల సాధనకు తాము మద్దతు ఇస్తున్నామని ఆయన చెప్పారు. కార్మికుల శ్రమతో కోట్లకు కోట్లు లాభాలు గడిస్తున్న యాజమాన్యం కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చి తీరాలన్నారు. రాజానగరం నియోజక వర్గంలో ఇసుక, మద్యం దందాలు పెరిగిపోయాయని,ఇక సంక్రాంతికి అయితే అన్నిచోట్లా బరులు ఏర్పాటుచేసి,ఒక్కొక్కడు రూ 10లక్షల నుంచి కోటి రూపాయల వరకు వేలం పెట్టి మరీ వసూలు చేయడం ద్వారా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ రూ 10కోట్లు దండుకున్నారని జక్కంపూడి రాజా తీవ్రంగా ఆరోపించారు. ఎన్నికల్లో ఖర్చు పెట్టిన సొమ్ము వసూలు చేసుకోవాలి కదా అని చెబుతున్నట్లు తెలుస్తోందని ఆయన వాపోయారు. రాజానగరంలో ఎప్పుడు లేని విధం గా డ్రగ్స్,రేవు పార్టీలు, జూదాలు జరిగాయని అనకాపల్లిలో పట్టుకున్న గంజాయి మూలాలు కాపవరంలో జనసేన నాయకుడు దగ్గర మూలాలు వున్నయన్నారు.. పవన్ కళ్యాణ్ కి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ముందుగా రాజానగరం ఎమ్మెల్యేను సస్పెండ్ చేయాలని,అలాగే కూటమి నుంచి బయటకు రావాలని ఆయన డిమాండ్ చేసారు. పేపరుమిల్లు కార్మికులకు న్యాయం చేయాలని జక్కంపూడి రాజా డిమాండ్ చేసారు. గతంలో చేసిన వేతన ఒప్పందం కంటే తక్కువ చేస్తామనడం సమంజసం కాదన్నారు. ప్రవీణ్ చౌదరి అనే వ్యక్తి ఒక బ్రోకర్ అని ఆయన తీవ్రంగా ఆరోపించారు. అతడి కారణంగానే కార్మికులకు అన్యాయం జరిగిందన్నారు.

# మార్క్సిస్టు నేత జ్యోతి బసుకు నివాళి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్వాతంత్ర్య సమరయోధు, భారత కమ్యూనిస్టు ఉద్యమం తొలితరం నేత, సిపిఎం వ్యవస్థాపక పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ జ్యోతిబసు 15వ వర్ధంతి సందర్భంగా జనవరి 17న రాజమండ్రి శ్యామల సెంటర్ పార్టీ కార్యాలయంలో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జువ్వల.రాంబాబు, పార్టీ సీనియర్ నాయకులు పోలిన వెంకటేశ్వరావు, ఎస్.ఎస్. మూర్తి లు జ్యోతి బసు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అరుణ్ మాట్లాడుతూ జ్యోతి బసు స్వాతంత్ర ఉద్యమం నుండి ఉద్యమ ప్రస్థానాన్ని ప్రారంభించిన కార్మిక నాయకుడిగా, కమ్యూనిస్టు పార్టీ తొలి తరం నాయకుడిగా జీవితాంతం ప్రజా ఉద్యమంలో కొనసాగరని తెలిపారు. బెంగాల్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా 23 సంవత్సరాలపాటు ఆదర్శ ప్రజా పతినిధిగా మంచిపరిపాలన అందించారాని అన్నారు. భుసంస్కరణలు అమలులో దేశంలోనే మొదటి స్థానంలో నిలిపారని, కార్మికుల హక్కులు కల్పించారాని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు, మతోన్మాద బీజేపీ కు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. జ్యోతి బసు స్ఫూర్తితో కార్మిక పోరాటాలు ముందుకు తీసుకుని వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి పవన్, జె రాం బాబు, జిల్లా కమిటీ సభ్యులు కర్రి రామకృష్ణ, బి. వి. ఎన్. పూర్ణిమరాజు, నాయకులు పోలిన వెంకటేశ్వరావు,ఎస్.ఎస్. మూర్తి, సుధ,తాతరావు, ఎస్. వెంకటేశ్వరావు తదితరులు పాల్గున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పెరవలి, కడియం పెరవలి మండలం ఖండవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-95 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘ నంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గురువులు, ప్రత్యేక అతిథిగాఈ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి ప్రముఖ పారిశ్రామికవేత్త భూపతిరాజు శ్రీరామ రాజు పాల్గొన్నారు. అనంతరం మృతి చెందిన బ్యాచ్ పూర్వ విద్యార్థులకు ఘనంగా నివాళి అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.

## వ్యవసాయ కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** వ్యవసాయ కార్మిక సంఘం క్యాలెండర్‌ను ప్రభుత్వ ముమ్మిడివరం నియోజకవర్గ శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు ఆవిష్కరించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి.ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం నిరంతరం పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం దృష్టికి వచ్చిన సమస్య పరిష్కారం అయ్యేవరకు వదలకుండా ఆ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుం టుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్య దర్శులు టేకుమూడి ఈశ్వరరావు, కెఎస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆపన్నులకు అండగా సిఎంఆర్ఎఫ్



**భీమవరం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) ఉపయోగ పడుతుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. స్థానికంగా తన క్యాంపు కార్యాల యంలో నలుగురు లబ్ధిదారులకు రూ.9,93,265 సిఎం సహాయ నిధి చెక్కుల ను ఎంఎల్ఎ అంజిబాబు అందించారు. అనంతరం కొత్త పూసలమర్రుకు చెందిన మోకా రజనీశ్రీ, మోకా లక్ష్మి, దుర్గాపురానికి చెందిన పుప్పాల కృష్ణ, రాయలంకు చెందిన కోళ్ల రత్నకుమారి, భీమవరానికి చెందిన మామిడి శ్రీరాములకు చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయ కులు కోళ్ల నాగేశ్వరరావు, జనసేన పట్టణాధ్యక్షుడు చెనమల్ల చంద్రశేఖర్, యర్రంశెట్టి శివకృష్ణ, ఆకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.







# మూలపాడులో చికెన్ మాయ

**- చచ్చిన కోళ్లతో వ్యాపారం - మార్కెట్ రేటు కంటే తక్కువ రేటు**
**- తక్కువ రేటని ములపాడు లో మాంసం కొంటే వ్యాధుల బారిన పడక తప్పదు**

**ఇబ్రహీంపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:** ఇబ్రహంపట్నం మండలంలో చికెన్ తక్కువ ధరకు దొరికేది మూలాపాడులోనే, తక్కువ ధరకు దొరుకుతుందని అక్కడ చికెన్ కొంటే చచ్చిన కోళ్ల మాంసం రుచి చూడాల్సిందే. కుటుంబాల లో జరిగే వేడుకలకు తక్కువ ధరకు ఎక్కడ చికెన్ దొరుకుతుందా అని ఆలోచిస్తారు. దానినే ఇక్కడ వ్యాపారులు ఆసరాగా తీసుకుని వ్యాపారం చేస్తున్నారు. ఆదివారం వచ్చిందంటే ఈ షాప్ లో ముందు బారులు తీరుతప్ప రేటు ఎందుకు తక్కువగా ఉంటుందని మాత్రం ఆలోచించడం లేదు. ఫుడ్ సేఫ్టీ మరియు క్వాలిటీ కంట్రోల్ అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని ప్రజల



ఆరోగ్యాలను కాపాడే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



బిక్కవోలు తోటపేటలో మండల ఎస్సి సెల్ నాయకులు సలగాని ఇస్సాకు ప్రమాదవశాత్తు గాయపడారు. వారిని పరామర్శించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి మండల ఎన్డీయే నాయకులు, తోటపేట ఎన్డీయే నాయకులు.

బిక్కవోలు, విశ్వం వాయిస్ న్యూస్:



ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం రాయవరం లోని రైల్వే బ్రిడ్జి వద్ద రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య. మృతుడు పెద్దారవీడు మండలం గొబ్బూరు గ్రామానికి చెందిన తిమ్మారెడ్డిగా గుర్తించిన పోలీసులు.

ప్రకాశం జిల్లా, విశ్వం వాయిస్ న్యూస్:

# తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రజావేదిక

**మంగళగిరి, విశ్వం వాయిస్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రజావేదికను శుక్రవారం నుంచి నిర్వహిస్తున్నారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో జనవరి 17 నుంచి 25 వరకు జరిగే ఈ కార్యక్రమంలో పాల్గొనే మంత్రులు, నేతల వివరాలను టీడీపీ తాజాగా ప్రకటించింది. జనవరి 17న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు.. జనవరి 18న మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ అశోక్‌బాబు.. జనవరి 20న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు(మైనార్టీ వ్యవహారాలు) ఎంఏ షరీఫ్, పీవీజీ కుమార్.. జనవరి 21న మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి.. జనవరి 22న హోంమంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్సీ బీటీ నాయుడు.. జనవరి 23న మంత్రి గొట్టిపాటి రవికుమార్, శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్‌విప్ పంచుమర్తి అనురాధ.. జనవరి 24న మంత్రి సవిత, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, దేవేంద్రప్ప.. జనవరి



25న మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు పాల్గొననున్నారు. వీరంతా ఆయా తేదీల్లో ప్రజల నుంచి వినతులుస్వీకరిస్తారు.

# జ్యోతిబసు జీవితం అందరికీ ఆదర్శం

**పెద్దాపురం (కాకినాడ), విశ్వం వాయిస్ న్యూస్ :** స్వాతంత్ర పోరాట యోధుడు, సిపిఎం వ్యవస్థాపక పొలిట్ బ్యూరో సభ్యులు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి జ్యోతి బసు జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని పార్టీ సభ్యులు పార్టీ అభివఅద్ధి కోసం కృషి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి డి.క్రాంతి కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక వరహాలయ్య పేటలోని యాసలపు సూర్యారావు భవనంలో సిపిఎం జిల్లా నాయకులు నీలపాల సూరిబాబు అధ్యక్షతన జరిగిన జ్యోతిబసు 15 వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ ఆయన ముఖ్యమంత్రిగా ఉండగా 24 లక్షల ఎకరాల మిగులు భూములు భూమిలేని పేద కుటుంబాలకు పంపిణీ చేసి దేశవ్యాప్తంగా అందరి మన్ననలు పొందారున్నారు. ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చినా పార్టీ నిర్ణయానికి పట్టుబడ్డ వ్యక్తి జ్యోతిబాస్ అన్నారు. తన వయసు రీత్యా ముఖ్యమంత్రి పదవి నుండి రిలీవ్ చేయమని పార్టీని కోరిన వ్యక్తి జ్యోతిబాస్ అన్నారు. ఈ సభా కార్యక్రమానికి ముందు జ్యోతి బాస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు దారపు రెడ్డి సత్యనారాయణ, డి.కృష్ణ, రొంగల వీర్రాజు, కూనిరెడ్డి అరుణ, గడిగట్ల సత్తిబాబు, అరుణ్, చల్లా విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# టీవీల్లో గేమ్ ఛేంజర్ మూవీ

**విశాఖలో సైబర్ క్రైమ్ అరెస్టులు..!**




**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :** గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్ బాక్సాఫీసు వద్ద నిరూపించుకునే లోపే పైరసీ భూతం చుట్టుముట్టింది. సంక్రాంతికి సినిమా బెనిఫిట్ షో పడగానే పైరసీ కాపీలు ఆన్ లైన్లో ప్రత్యక్ష మయ్యాయి. వైజాగ్ లో అయితే ఏకంగా లోకల్ టీవీ ఛానల్లోనే గేమ్ ఛేంజర్ సినిమా ప్రసారమైంది. దీంతో గేమ్ ఛేందర్ నిర్మాతలు షాకయ్యారు. ఓవైపు సినిమాకు మిక్సెడ్ టాక్ రావడం, మరోవైపు ఇలా కేబుల్ ఛానళ్లలో పైరసీ కాపీ ప్రసారం చేస్తుండటంతో అప్రమత్తమ్యయారు. సైబర్ క్రైమ్ పోలీసులకు గేమ్ ఛేంజర్ నిర్మాతలు ఫిర్యాదులు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.. ఇవాళ ఉదయం వైజాగ్ లోని ఏపీ లోకల్ టీవీ ఛానల్ నిర్వాహకుల్ని అరెస్టు చేసారు. చిత్రం పైరసీ కాపీని ఎక్కడ సంపాదించారన్న వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అలాగే ఛానల్ ఎక్విప్మెంట్ ను సైతం సీజ్ చేసారు. పైరసీ చట్టం కింద కేసు నమోదు చేసి విచారించేందుకు సిద్ధమవు తున్నారు. కాపీరైట్ సేఫ్టీ సిస్టమ్స్.మేనేజింగ్ డైరెక్టర్ హెచ్.వి.చలపతి రాజు, బృందంతో పాటు గాజువాక పోలీస్ ,క్రైమ్ క్లూస్ టీమ్, విశాఖపట్నం కమిషనరేట్ అప్పల రాజు అనే వ్యక్తి ప్రాతినిధ్యం వహిస్తున్న ఏపీ లోకల్ టీవీపై దాడులు నిర్వహించినట్లు తెలిపారు.

# ఎన్నికల్లో పోటీ చేయాలంటే ఇద్దరు తప్పనిసరి

**చంద్రబాబు కొత్త చట్టం..!!**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రతిపాదన చేసారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలంటే కొత్త అర్హత తెర పైకి తీసుకొచ్చారు. ఈ మేరకు చట్టం తీసుకొస్తామని వెల్లడించారు. రాబోయే రోజు ల్లో కనీసం ఇద్దరు పిల్లలు ఉంటేనే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అవకాశం కల్పించే ఆలోచన చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. చట్టం చేసిన తర్వాత పిల్లలు కనేవారికే ఇది వర్తిస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. దీంతో, రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లలు ఉన్నవారికే అవకాశం దక్కేలా కొత్త చట్టం సిద్ధం అవుతోంది. చంద్రబాబు ప్రతిపాదన ముఖ్యమంత్రి చంద్రబాబు అనూహ్య ప్రతిపాదన తెర మీదకు తెచ్చారు. తాజాగా రాష్ట్రంలో సంపద పెంపు.. పేదరికం నిర్మూలన గురించి వివరించిన చంద్రబాబు.. దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తగ్గటం పైన ఆసక్తికర విశ్లేషణ చేసారు. గతంలో జనాభా పెంపు వద్దని చెప్పే పరిస్థితులు ఉండేవని.. జనాభా నియంత్రణ కోసం ప్రోత్సాహకాలు ఇచ్చే అవసరం ఉండేదని చంద్రబాబు గుర్తు చేసారు. కానీ, ఇప్పుడు పరిస్థితుల్లో మార్పులు వచ్చాయని చంద్రబాబు పేర్కొన్నారు. జనాభా ప్రోత్సహించేలా ఎన్నికల నిర్వహణలో కొత్త చట్టం దిశగా ఆలోచన చేస్తున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. భవిష్యత్ ఇలా 2026 లో ఏపీ జనాభా 5.38 కోట్లు ఉంటుందని అంచనాగా చెప్పారు. అయితే, క్రమేణా మార్పు లు చేసుకుంటూ..2051 నాటికి 5.41 కోట్లకు చేరుతుందని పేర్కొన్నారు. ఇది ప్రమాదకరమని పేర్కొన్న చంద్రబాబు ప్రతీ జంటకు 2.1 మంది పిల్లలు జన్మిస్తేనే జనాభా సక్రమ నిర్వహణ సాధ్యం అవుతుందని విశ్లేషించారు. అందులో భాగంగా ఎన్నికల్లో పోటీ చేసే వారి కోసం కొత్త చట్టం తెచ్చే ఆలోచన చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ చట్టం ద్వారా కొత్త విధానం ప్రకారం, సర్పంచ్, మున్సిపల్ కౌన్సిలర్, కార్పొరేషన్ చైర్మన్, లేదా మేయర్ వంటి పదవులకు పోటీ చేయాలనుకునే వ్యక్తులు కనీసం ఇద్దరు పిల్లలను కలిగి ఉండాల్సి ఉంటుందని స్పష్టం చేసారు. చట్టం తరువాత ఒకప్పుడు, ఎక్కువ మంది పిల్లలు ఉన్న వ్యక్తులు పంచాయతీ లేదా స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడానికి అనుమతించకూడదనే నిర్ణయం జరిగిందని గుర్తు చేసారు. కానీ, ప్రస్తుతం రూపు దిద్దుకుంటున్న విమానాశ్రయాలు.. భారీ రోడ్ల విస్తరణ వంటివి వినియోగానికి జనాభా తగ్గిపోతే ఏంటి ప్రయోజనమని చంద్రబాబు ప్రశ్నించారు. దీంతో, భవిష్యత్ కోసం జనాభా పెరగాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. సంపద సృష్టి, ఆదాయ వృద్ధి తో పాటుగా జనాభా పెంపు పైన ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగా రాబోయే రోజుల్లో కనీసం ఇద్దరు పిల్లలు ఉంటేనే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అవకాశం కల్పించాలని అనుకుంటున్నట్లు చెప్పారు. చట్టం చేసిన తర్వాత పిల్లలు కనేవారికే ఇది వర్తిస్తుందని చంద్రబాబు స్పష్టం చేసారు.

## మోహన్ బాబు, మంచు మనోజ్‌కు
# చంద్రగిరి పోలీసుల షాక్..!



**తిరుపతి, విశ్వంవాయిస్ న్యూస్ :** టాలీవుడ్ నటుడు మంచు మోహన్ బాబు కుటుంబ వివాదాలు ఇప్పట్లో సమసిపోయేలా కనిపించడం లేదు. తిరుపతి జిల్లా రంగంపేటలో ఉన్న మోహన్ బాబు యూనివర్శిటీ విషయంలో ఆయనకూ, కుమారుడు మంచు మనోజ్ కు సాగుతున్న పోరు తాజాగా మరో మలుపు తిరిగింది. మోహన్ బాబు యూనివర్శిటీలోకి వెళ్లకుండా మంచు మనోజ్ పై కోర్టు ఆంక్షలు విధించినా తన తాత సమాధికి వెళ్లేందుకు ఆయన ప్రయత్నించడం తాజా వివాదానికి కారణమైంది. మోహన్ బాబు యూనివర్శిటీలోకి వెళ్లేందుకు ముందుగానే ఏర్పాట్లు చేసుకున్న మంచు మనోజ్.. భార్య మౌనికా రెడ్డితో కలిసి వచ్చారు. పోలీసులు హెచ్చరిస్తున్నా పట్టించుకోకుండా యూనివర్శిటీలోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో యూనివర్సిటీ సిబ్బందికీ, మనోజ్ బౌన్సర్లకూ మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. చివరకు పోలీసులకు తన తాత సమాధి వరకూ వెళ్లి వస్తానని చెప్పి అనుమతి తీసుకుని మనోజ్ లోపలికి వెళ్లారు. దీంతో వివాదం ముగిసిందని భావిస్తున్న తరుణంలో పోలీసులు, మోహన్ బాబు వర్శిటీ సిబ్బందిపై మనోజ్ ఫైర్ అయ్యారు. దీనికి కొనసాగింపుగా మోహన్ బాబు యూనివర్శిటీ సిబ్బందిపై చంద్రగిరి పోలీసు స్టేషన్ కు వెళ్లి మంచు మనోజ్ ఫిర్యాదు చేశారు. అదే సమయంలో మంచు మనోజ్ దంపతులపై మోహన్ బాబు పీఏ చంద్రశేఖర్ నాయుడు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఇరువర్గాలపై కేసులు నమోదు చేశారు. మోహన్‌బాబు పీఏ చంద్రశేఖర్ నాయుడు ఫిర్యాదుతో మంచు మనోజ్, మౌనికతో పాటు మరో ముగ్గురిపై కేసులు నమోదు చేసిన పోలీసులు.. మనోజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మోహన్‌బాబు పీఏతో పాటు ఎంబీయూ సిబ్బంది 8 మందిపై కేసులు పెట్టారు. దీంతో ఈ వ్యవహారంలో పోలీసుల తదుపరి యాక్షన్ పై ఉత్కంఠ నెలకొంది.

# కొత్త మద్యం షాపులకు సిద్ధం - ఏ జిల్లాలో ఎన్ని, కొత్త రికార్డు..!!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో మరిన్ని మద్యం దుకాణాలు ఏర్పాటు కానున్నాయి. ఈ మేరకు జిల్లాల వారీగా కొత్త మద్యం దుకణాల నోటిఫికేషన్ జారీకి రంగం సిద్ధం అవుతోంది. కొత్త మద్యం పాలసీ అమలు తరువాత ఏపీ లో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. సంక్రాంతి వేళ మద్యం సేల్స్ కొత్త రికార్డు నెలకొల్పాయి. ఏకంగా మూడు రోజుల్లో రూ 400 కోట్ల మేర అమ్మకాలు జరిగాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా వినియోగం జరిగినట్లు అధికారిక లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. రికార్డు అమ్మకాలు ఏపీలో సంక్రాంతి వేళ మద్యం అమ్మకాలు భారీగా జరిగాయి. ప్రభుత్వం కొత్త మద్యం పాలసీలో భాగంగా రూ 99 కే క్వార్టర్ మద్యం అందుబాటులోకి తెచ్చింది. కొత్త సంవత్సరం వేళ భారీగా మద్యం అమ్మకాలు జరిగాయని భావించగా.. ఇప్పుడు సంక్రాంతికి ఆ రికార్డు బ్రేక్ అయింది. తాజాగా సంక్రాంతి 3 రోజుల్లో 400 కోట్ల అమ్మకాలు జరిగాయి. సాధారణం కంటే 160 కోట్లు ఎక్కువగా అమ్మకాలు జరిగినట్లు తెలుస్తోంది. గతంలో ఎప్పుడూ లేనంతగా వినియోగం ద్వారా లిక్కర్ సేల్స్ కొత్త రికార్డు నెలకొల్పాయి. ఇక, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కల్లు గీత కార్మికుల కు రాష్ట్రంలో 340 మద్యం షాపుల కేటాయింపుకు రంగం సిద్ధమైంది. ఎన్నికల




హామీ మేరకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కల్లుగీత ఉపకులాల వారీగా వారం రోజుల్లో వీటికి నోటిఫికేషన్ జారీ చేయనుంది. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రైవేటు మద్యం షాపుల పాలసీలో 3,396 షాపులకు లైసెన్సులు జారీచేశారు. అందులో 10శాతం ఇప్పుడు గీత కులాలకు ఇవ్వనున్నారు. అలా వచ్చే 340 షాపుల్లో నాలుగు షాపులు సొండి కులానికి విడిగా కేటాయిస్తారు. గతంలో సీఎం చంద్రబాబు హామీ ఇచ్చిన కుటుంబానికి ఒక షాపును కేటాయించనున్నారు. మిగిలిన 335 షాపులకు నోటిఫికేషన్ జారీచేస్తారు. దరఖాస్తుదారులు తప్పనిసరిగా కుల ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలి. దరఖాస్తు రుసుము రూ.2లక్షలుగా ఉంది. అయితే లైసెన్స్ ఫీజులు సగం చెల్లిస్తే సరిపోతుంది. 2016లో చేసిన స్మార్ట్ పల్స్ సర్వేని కులాల జనాభాకు ప్రామాణికంగా ఈ దుకాణాల ఏర్పాటుకు నిర్ణయించారు. ఏ జిల్లాలో ఎన్ని తిరుపతి జిల్లాలో అత్యధికంగా 23 షాపులు గీత కులాలకు కేటాయించారు. అల్లూరి జిల్లాలో ఒక్క టీ లేదు. అనంతపురంలో 14, శ్రీసత్యసాయిలో 9, అన్నమయ్యలో 11, చిత్తూరులో 10, తూర్పు గోదావరిలో 13, కాకినాడలో 16, కోనసీమలో 13, బాపట్లలో 12, గుంటూరులో 13, పల్నాడులో 13, కడపలో 14, కృష్ణాలో 12, ఎన్టీఆర్‌లో 11, కర్నూలులో 10, నంద్యాలలో 11, నెల్లూరులో 18, ప్రకాశంలో 18, పార్వతీపురం మన్యంలో 4, శ్రీకాకుళంలో 18, అనకాపల్లిలో 15, విశాఖ 14, విజయనగరంలో 16, ఏలూరులో 14, పశ్చిమగోదావరిలో 18 షాపులు గీత కులాలకు కేటాయించ నున్నారు. ఇందు కోసం గీత కులాలను మూడు కేటగిరీలు చేశారు. ఎ-కేటగిరీలో యాత, బి-కేటగిరీలో గౌడ, ఈడిగ, గౌడ(గమళ్ల), కలాలీ, గౌండ్ల, శ్రీసాయన, సొండి, శెట్టిబలిజ కులాలు ఉన్నాయి. ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వెల్లడించారు.



శనివారం/18/జనవరి/2025
www.viswamvoice.com

తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్

విశ్వంవాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

## తెలిసొచ్చింది



స్వామి వాళ్ళ పెంపుడుకుక్క నల్లది. స్వామివాళ్ళ పక్కింట్లోకి ఈ మధ్యన నాగరాజుగారి కుటుంబం దిగింది. వాళ్ళు తెల్లకుక్కను పెంచుకుంటున్నారు. యజమాని తనను బాగా చూసుకుంటున్నా, తెల్లకుక్క అప్పుడప్పుడూ ఇంట్లోవాళ్ళకు తెలియకుండా బయటకు వెళ్లేది. కొన్ని కుక్కలతో కలిసి వీధుల్లో తిరుగుతూ ఉండేది. తెల్లకుక్క చేసే పనులను ఆసక్తిగా గమనించేది నల్లకుక్క. అది తెలుసుకున్న తెల్లకుక్క తను చేసే పనులను గురించి నల్లకుక్కకు గొప్పగా చెప్పేది. తను బయటకు ఎలా వెళ్ళేదీ, ఇతర కుక్కలను ఎలా ఓడించేదీ, మాంసం కొట్ల దగ్గర ముక్కలను ఎలా దొంగిలించేదీ చెప్పేది. ఒకరోజు 'అన్నా! నీ గొప్పతనం చూడాలని ఉంది. ఒక్కసారి నన్ను నీతో తీసుకెళ్లవా?' అని నల్లకుక్క, తెల్లకుక్కను అడిగింది. 'నేనైతే ఇంటి నుండి ఎప్పుడైనా బయటికి వెళ్ళిపోగలను. నువ్వు అలా రాలేవు. అందుకని నీ యజమాని నిన్ను ఆదివారం బయటకు వదులుతాడు కదా? ఆ రోజు నిన్ను నాతో తీసుకెళ్తాను' అంది తెల్లకుక్క. తన కోరిక తీరబోతున్నందుకు సంతోషించింది నల్లకుక్క. ఓ ఆదివారం నల్లకుక్క, తెల్లకుక్కతో కలిసి వీధుల్లో తిరగసాగింది. నల్లకుక్కను వెంటేసుకుని తెల్లకుక్క ఒక మాంసం కొట్టు దగ్గరికి వెళ్ళింది. అలవాటు ప్రకారంగా మాంసపు ముక్కను కాజేయబోయింది. ఒక్కసారిగా కొట్టు యజమాని దుడ్డుకర్రతో తెల్లకుక్క మీదకు దూకి 'ప్రతివారం నా కొట్టుకు వచ్చి మాంసపు ముక్కలను కాజేస్తుంది నువ్వేగా' అంటూ బాదాడు. తెల్లకుక్క కాలు విరిగింది. కదలకుండా ఉండిపోయింది. నల్లకుక్కని కూడా కొట్టసాగాడు కొట్టు యజమాని. 'మీ మాంసపు ముక్కను కాజేసింది నేను కాదు కదా. నన్ను ఎందుకు కొడుతున్నారు? నన్ను వదిలేయండి' అని ప్రాధేయపడింది నల్లకుక్క. 'దొంగకుక్కతో కలిసి వచ్చిన నువ్వు కూడా తోడుదొంగవే!' అంటూ కొట్టువాడు నల్లకుక్కనూ కొట్టాడు. కొట్టువాడు తెల్లకుక్కను కొట్టటానికి దానివైపు తిరగగానే నల్లకుక్క మెల్లగా అక్కడ నుండి తప్పించుకుంది. 'చెడ్డ పనులు చేయటమే కాదు. చెడ్డ పనులు చేసే వాళ్ల పక్కన ఉండటం కూడా తప్పే. ఇంకెప్పుడూ ఇటువంటి తప్పుడు పనులు చేయకూడదు!' అనుకుంటూ తనను బాగా చూసుకునే తన యజమాని ఇంటికి పరుగుతీసింది నల్లకుక్క.

## ఏపీకి మరో ఫేమస్ కంపెనీ




ఒకప్పుడు విలాసానికి ప్రతిరూపంగా ఉండే ఏసీలు ఇప్పుడు సాధారణమయ్యాయి. మారిన వాతావరణ పరిస్థితుల్లో ఏసీల వాడకం ఇప్పుడు కామన్ గా మారాయి. ఇప్పుడు ఏసీలను ఎవరూ లగ్జరీగా చూడటం లేదు. అవసరమైన వస్తువుల జాబితాలోకి ఏసీ వచ్చేసింది. ఇక.. ఏసీలకు సంబంధించిన ప్రముఖ కంపెనీలు అన్నంతనే పలు పేర్లు గుర్తుకు వస్తాయి. అందులో తప్పనిసరిగా ఉండేది డైకిన్. జపాన్ కు చెందిన ఈ కంపెనీ పేరు చెప్పినంతనే ఏసీలు.. ఫ్రిజ్ లతో పాటు పలు ఎలక్ట్రికల్ వస్తువులు గుర్తుకు వస్తాయి. అలాంటి ప్రముఖ కంపెనీ ఇప్పుడు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైంది.

ఏపీలోని శ్రీసిటీలో 75 ఎకరాల్లో రూ.వెయ్యి కోట్ల పెట్టుబడితో కంప్రెసర్ల తయారీ యూనిట్ ను ఏర్పాటు చేయనుంది. తైవాన్ కు చెందిన రెచి ప్రెసిషన్ భాగస్వామ్యంతో ఈ పెట్టుబడులు పెట్టనున్నారు. డైకిన్ ఇండియా.. రెచి ప్రెసిషన్ కలిసి ఇన్వర్టర్.. నాన్ ఇన్వర్టర్ ఏసీల్లో వాడే రోటరీ కంప్రెసర్లను తయారు చేస్తారు. వీటిని దేశీయంగానే కాదు.. కొన్ని దేశాలకు ఎగుమతి చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో మెజార్టీ వాటాదారుగా డైకిన్ ఉంటుంది. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25 మార్చి 31 లోపు) లోపే పెట్టుబడుల ప్రతిపాదన కార్యరూపంలోకి రానుంది. శ్రీసిటీలో ఏర్పాటు చేసే యూనిట్ తో కలిపి దేశంలో మూడు తయారీ యూనిట్లను ఏర్పాటు చేసినట్లు అవుతుంది. మరో ప్రత్యేకత ఏమంటే.. ఈ సంస్థకు శ్రీసిటీలో ఏర్పాటు చేసే యూనిట్ ఆగ్నేయాసియాలోనే అతి పెద్దది. ప్రస్తుతం దేశంలో 20 లక్షల ఏసీ యూనిట్లను డైకిన్ తయారు చేస్తోంది. మరో ఆరేళ్లలో అంటే 2030 నాటికి ఉత్పత్తి సామర్థ్యాన్ని ఏడాదికి 50 లక్షల యూనిట్లకు చేర్చాలన్నదే లక్ష్యంగా కంపెనీ భావిస్తోంది. దేశీయంగా ఏసీ అమ్మకాల్లో మెజార్టీ వాటాను సొంతం చేసుకోవాలన్నది డైకిన్ లక్ష్యంగా చెబుతున్నారు. తాజా ఒప్పందంతో మధ్యతరగతి వారికి తక్కువ ధరలకే ఏసీలను అందించటం సాధ్యమవుతుందని చెబుతున్నారు. ఒకటి తర్వాత ఒకటి చొప్పున ఏపీకి వస్తున్న కంపెనీల జాబితాలో డైకిన్ చేరినట్లైంది.

## శాకాహారులు ఎక్కువగా ఉన్న దేశాలివే!

అయితే ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా చలా మంది ఇప్పుడు శాకాహారాన్ని అవలంభిస్తున్నారని అంటుంటారు. కొంతమంది చిన్నప్పటి నుంచీ మాంసాహారులు అయినప్పటికీ.. కారణాలు ఏమైనా కాలక్రమంలో శాకాహారులుగా మారిపోతున్నారు. ఇంకొంత మంది పుట్టినప్పటి నుంచీ శాకాహారులుగా ఉన్నా తదనంతర కాలంలో మాంసాహారులవుతున్నారని అంటుంటారు. ఏది ఏమైనప్పటికీ.. ఎవరు ఎలా మారినప్పటికీ.. శాకాహారం తినడమా, మాంసాహారం తినడమా అనేది పూర్తిగా వ్యక్తిగత ఎంపికనే చెప్పాలి. అయితే ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా చలా మంది ఇప్పుడు శాకాహారాన్ని అవలంభిస్తున్నారని అంటుంటారు. లైఫ్ స్టైల్ ఛేంజ్ లో భాగంగా ఆహారపు అలవాట్లనూ మారుస్తున్నారు. కొంతమంది హెల్త్ కాన్సియష్ కాస్త ఎక్కువగా ఉండి కూడా ఇలాంటి నిర్ణయాలు చేస్తున్నారని చెబుతుంటారు. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా శాకాహారుల సంఖ్య పెరుగుతుందని అంటుంటారు. ఈ నేపథ్యంలో ప్రపంచం వ్యాప్తంగా శాకాహారులు ఎక్కువగా ఉన్న టాప్ – 5 దేశాలను ఒకసారి పరిశిలిద్దాం...!



భారతదేశం: అత్యధిక సంఖ్యలో శాకాహారం తినేవారు ఎక్కువగా ఉన్న దేశాల్లో అగ్రస్థానంలో ఉంది భారత్. ఇక్కడ ఉన్న జనాభాలో సుమారు 30శాతం మందికి పైగా ప్రజలు శాకాహారమే తింటారని చెబుతున్నారు. ఈ శాతంలో ప్రధాన వాటా హర్యానా, రాజస్థాన్ లలో నివసిస్తున్న ప్రజలని అంటుంటారు!

ఇజ్రాయెల్: ఇజ్రాయెల్ జనాభాలో సుమారు 13 శాతం మంది ప్రజలు శాకాహారులే. మనిషి తన ఆకలిని తీర్చుకోవడానికి జంతువులను చంపడాన్ని సమర్థించలేమని ఇక్కడ నివసించే కొంతమంది ప్రజానికం బలంగా నమ్ముతారంట.

తైవాన్: శాఖాహార ఆహారాన్ని భుజించే జనాభా ఎక్కువగా ఉన్న దేశాల్లో తైవాన్ మూడో స్థానంలో ఉంది. ఇక్కడున్న మొత్తం జనాభాలో 12 శాతం మంది ఇక్కడ శాకాహారాన్నే అనుసరిస్తున్నారు. ఇక్కడ వెజ్ రెస్టారెంట్స్ చాలానే ఉన్నాయి.

ఇటలీ: ఇటలీ జనాభాలో సుమారు 10 శాతం మంది ప్రజలు వెజిటేరియన్స్. వాస్తవానికి ఇటలీ నాన్ వెజ్ వంటకాలకు ఎక్కువ ప్రసిద్ధి చెందినప్పటికీ.. ఇక్కడ శాకాహారుల సంఖ్య కూడా వేగంగా పెరుగుతోందని తాజా నివేదికలు చెబుతున్నాయి.

ఆస్ట్రియా: ప్రపంచ వ్యాప్తంగా శాకాహార ఆహారాన్ని అనుస రించే వ్యక్తుల విషయంలో ఆస్ట్రియా ఐదో స్థానంలో ఉంది. ఇక్కడ సుమారు 9 శాతం మంది ప్రజలు కూరగాయలను తినేందుకే ఇష్టపడుతున్నారు.

## అక్కడ నో హైహీల్స్...

పర్యాటకులను ప్రత్యేకంగా ఆకర్షించే ప్రదేశాలు, కట్టడాలు, సదుపాయాలు ఉండే దేశాల్లో.. రూల్స్ కూడా ఎక్కువగానే ఉంటాయి. వీటిలో కొన్ని రూల్స్ షాకింగ్ గా ఉంటే.. మరికొన్ని సర్ ప్రైజ్ గానూ, మరికొన్ని సీరియస్ గానూ ఉంటాయని అంటారు. ఈ సమయంలో ఆసక్తికర రూల్స్ ఉన్న దేశాలు.. అక్కడున్న రూల్స్, అతిక్రమిస్తే పడే శిక్షలు ఏమిటనేది ఇప్పుడు చూద్దామ్!

మలేషియా: టురిస్టులు ఎక్కువగా వెళ్లే దేశాల్లో మలేషియా ఒకటి. ఇక్కడ పర్యాటకులకు కొన్ని స్ట్రిక్ట్ రూల్స్ ఉంటాయి. ఇందులో భాగంగా... ఇక్కడ మీ సంభాషణలు కులం, మతం వంటి సున్నితమైన అంశాలకు దూరంగా ఉండాలి. ఇక్కడ మసీదుల్లో ప్రవేశించేటప్పుడు నిరాడంబర దుస్తులు ధరించాలి. రంజాన్ మాసంలో మద్యపానం, దూమపానం పబ్లిక్ గా చేయకూడదు. ఈ పన్ను భారం మోసేందుకు సిద్ధంకండి ఇండోనేషియా: ఇక్కడ మద్యపానం చేయడానికి అర్హత గల వయసు 21 సంవత్సరాలు కాగా.. రంజాన్ మాసంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేయకూడదు. ఇక పర్యాటకానికి బాగా ప్రసిద్ధి చెందిన బాలీలో టూరిస్టులకు ప్రత్యేకంగా టాక్స్ ఉంటుంది. ఇక్కడ డ్రగ్స్ వాడినా, సరఫరా చేసినా మరణశిక్ష విధిస్తారు. ఇక్కడ డ్రైవింగ్ చేయాలంటే.. ఇంటర్నేషనల్ డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి. జపాన్: ప్రపంచ ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాల్లో జపాన్ ఒకటి. ఇక్కడ అటు పురాతన దేవాలయాల ప్రశాంతతతో పాటు ఆధునిక నగరాల సందడీ కనిపిస్తుంది. ఇక్కడ దూమపానానికి ప్రత్యేకమైన ప్రదేశాలు ఏర్పాటు చేశారు. పబ్లిక్ ప్లేస్ లో పొగతాగితే లోపలేస్తారు. ఇక్కడ రెస్టారెంట్స్ లో టిప్స్ ఇచ్చే ఆచారం లేదు. దానికి బదులుగా సర్వీస్ ఛార్జెస్ వేస్తారు. థాయిలాండ్: ఈ దేశంలో డ్రగ్స్ వాడినా, రవాణా చేసినా మరణశిక్షతో పాటు భారీ జరిమానా విధిస్తారు. ఇక్కడ రాజును, రాజకుటుంబాన్ని ఎప్పుడూ అగౌరవపరచకూడదు. ఇక్కడ రాజుకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే జీవితకాలం జైలుశిక్ష తప్పదు. ఇదే సమయంలో... థాయ్ వ్యక్తిని తలపై తాకకూడదు. ఇక్కడ ఆలయాల్లోకే కాదు.. ఎవరైనా ఇంటికి వెళ్లినా, షాప్ కు వెళ్లినా చెప్పులు / షూస్ బయటే విడిచిపెట్టాలి. సింగపూర్: సింగపూర్ లో పబ్లిక్ ప్లేస్ లో పొగతాగడం, బబుల్ గమ్ నమిలి ఉమ్మడం, పబ్లిక్ టాయిలెట్స్ ను అపరిశుభ్రం చేయడం, పొగాకు ఉత్పత్తులు నమలడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, షాపుల్లో దొంగతనాలు చేయడం వంటివాటికీ జరిమానాతో పాటు కఠినమైన శిక్షలు ఉంటాయి. రాత్రి 10:30 నుంచి ఉదయం 7 గంటల మధ్య.. లేదా, లిక్కర్ కంట్రోల్ జోన్ లలో బహిరంగంగా మద్యం సేవించడం చట్టవిరుద్ధం. గ్రీస్: గ్రీస్ దేశంలోని ఏథేన్స్ లోని ఆక్రోపోలిస్ తో సహా అనేక పురాతన ప్రదేశాలలో హీల్స్ అనుమతించబడవు. జాతీయ సంపద దెబ్బతినకుండా రక్షించడానికి అక్కడి అధికారులు 2009 నుంచి ఇక్కడ హై హీల్స్ ని నిషేధించారు. ఇక్కడ అధికంగా మద్యం సేవించినా, డ్రగ్స్ వాడినా, కలిగి ఉన్నా అరెస్ట్ చేస్తారు. ఇక్కడ సైనికులను ఫోటోలు తీయకూడదు.



## బ్యాంకింగ్ ఉద్యోగుల్లక్కు ఏఐ ఎఫెక్ట్

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అందుబాటులోకి వచ్చిన తర్వాత అనేక అద్భుతాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రధానంగా డిజిటల్ రంగంలో ఏఐ తన పరిధిని రోజు రోజుకీ విస్తరించుకుంటుందని అంటున్నారు. ఏఐ చాట్ బాట్ ల సాయంతో చాలా పనులు సులభంగా జరిగిపోతున్నాయని చెబుతున్నారు. ఇదే సమయంలో... ఏఐ ఎంట్రీ వల్ల ఉద్యోగాలకు పెద్ద దెబ్బ అనే చర్చా తదనుగుణంగా తెరపైకి వచ్చింది. ఈ సమయంలో తాజాగా బ్యాంక్ ఉద్యోగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భారీ కోత విధించే అవకాశం ఉందనే చర్చ తెరపైకి వచ్చింది. ఈ సందర్భంగా... బ్లూమ్ బెర్గ్ నివేదిక షాకింగ్ విషయాలు వెల్లడించింది. అవును... బ్యాంకింగ్ రంగంలో గణనీయమైన మార్పులు తీసుకురావడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సిద్ధంగా ఉందని బ్లూమ్ బెర్గ్ వెల్లడించింది. ఇందులో భాగంగా... రాబోయే ఐదేళ్లలో గ్లోబల్ బ్యాంక్ లు తమ ఉద్యోగుల సంఖ్యను సూమారు 2,00,000 వరకూ తగ్గించగలవని అంచనా వేసింది. దీనికి కారణం... భవిష్యత్తులో బ్యాంకులు తమ తమ కార్యకలాపాలను క్రమ బద్ధీకరించడానికి, ఖర్చులను తగ్గించుకోవడంతోపాటు కస్టమర్ అనుభవాలను మెరుగుపరచడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ని ఎక్కువగా అనుసరిస్తాయని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇది బ్యాంకింగ్ ఉద్యోగాల్లో సుమారు 3శాతం వార్షిక క్షీణతను సూచిస్తుందని అంటున్నారు. అయితే... ఏఐ వల్ల కొన్ని ఉద్యోగాలు కనుమరుగవుతున్నప్పటికీ.. ఏఐ అభివృద్ధి కొన్ని కొత్త ఉద్యోగాలను సృష్టించే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. ఈ క్రమంలో... బ్యాంకింగ్ రంగంలో మాత్రమే కాకుండా.. చాలా కంపెనీలు అన్ని ఎంట్రీ లెవెల్ ఉద్యోగాలను ఏఐతో భర్తీ చేయడానికి కృషి చేస్తున్నాయని చెబుతున్నారు.




## తులసిబాబు బెయిల్ పిటీషన్ వాయిదా

డిప్యూటీ స్పీకర్ రఘురామపై కస్టోడియల్ టార్చర్ కేసులో నిందితుడు కామేపల్లి తులసిబాబు బెయిల్ పిటీషనును హైకోర్టు వాయిదా వేసింది. ఈ కేసులో బాధితుడు రఘురామరాజు ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయడంతో న్యాయస్థానం అనుమతించింది. రఘురామపై థర్డ్ ప్రయోగించిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కామేపల్లి తులసిబాబు ఈ నెల 8న అరెస్టు అయ్యారు. ఆ రోజు తులసిబాబును విచారించిన ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా, 14 రోజుల రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. దీంతో తనకు బెయిల్ ఇవ్వాల్సిందిగా అభ్యర్థిస్తూ నిందితుడు ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ కేసులో ఇంప్లీడ్ అయ్యేందుకు రఘురామ పిటిషన్ దాఖలు చేయడంతో ఆయన తరపున వాదనలు వినేందుకు ఈ నెల 20వ తేదీకి కేసును వాయిదా వేశారు. సుప్రీంకోర్టుకు బీఆర్ఎస్.. ఆ ఎమ్మెల్యేల్లో టెన్షన్ నిందితుడికి వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలు లేవని, పోలీసులు సరైన సాక్ష్యాధారాలు సేకరించడంలో విఫలమయ్యారని తులసిబాబు తరపు న్యాయవాదులు వాదించారు. తులసిబాబుకు బెయిల్ ఇవ్వాల్సిందిగా కోర్టును అభ్యర్థించారు. అయితే పోలీసు విచారణలో తులసిబాబు సహకరించలేదని, అతడిని పోలీసు కస్టడీకి అప్పగించాలనే పిటిషన్ సెషన్స్ కోర్టు విచారిస్తున్నందున ఈ దశలో బెయిల్ ఇవ్వవద్దని ప్రభుత్వ న్యాయవాది పోశాని వెంకటేశ్వర్లు వాదించారు. మరోవైపు ప్రతివాది రఘురామ తరపు వాదనలు వినిపించిన న్యాయవాది వి.వి.లక్ష్మీనారాయణ తమ వాదనలు వినిపించేందుకు సోమవారానికి కేసును వాయిదా వేయాలని కోర్టును కోరారు. గతంలో రాజద్రోహం కేసులో అరెస్టు అయిన అప్పటి వైసీపీ ఎంపీ, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామపై పోలీసు కస్టడీలో ప్రైవేటు వ్యక్తులు దాడి చేశారని గుంటూరు నగరంపాలెం పోలీసులు కేసు ఫైల్ చేశారు. ఈ కేసులో ఏ1గా అప్పటి సీఐడీ ఏఎస్పీ విజయపాల్ ను అరెస్టు చేయగా, అప్పటి సీఐడీ డీజీ సునీల్ కుమారు అనుచరుడైన తులసిబాబు పోలీసులతో కలిసి రఘురామపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీంతో ఈ నెల 8న ప్రధాన నిందితుడు విజయపాల్ తో కలిపి తులసిబాబును ప్రకాశం ఎస్పీ దామోదర్ విచారించారు. తులసిబాబుకు వ్యతిరేకంగా బలమైన ఆధారాలు ఉండటంతో అరెస్టు చేశారు.




## బీజేపీ చీఫ్ దురాచారం!

దేశానికి నీతులు చెప్పే నాయకులు అవినీతి, అక్రమాల కేసుల్లో కూరుకు పోతున్నారు. తాజాగా ఓ అత్యాచారం కేసులో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిపై కేసు నమోదైంది. ఓ యువతికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తా నని, నటిగా కూడా అవకాశం కల్పిస్తానని నమ్మ బలికి.. ఆమెపై అత్యాచారానికి ఒడిగట్టారు. అయితే.. ఈ ఘటన జరిగిన 20 మాసాల తర్వాత.. బాధితురాలు ఫిర్యాదు చేయడం గమనార్హం. ఇప్పటి వరకు ఆమె పై పలు మార్లు అత్యాచారం జరిగినట్టు పోలీసులు నిర్ధారించారు. ఆయన ఒక్కడే కాకుండా.. ఓ ప్రముఖ గాయకుడు కూడా పలు మార్లు అత్యాచారం చేసినట్టు గుర్తించారు. ఏం జరిగింది? ఢిల్లీకి చెందిన ఓ యువతి(23) తన స్నేహితురాలితో కలిసి 2023, జూలైలో హిమాచల్ ప్రదేశ్‌కు వెళ్లారు. అక్కడి పర్యాటక ప్రాంతాలను సందర్శించాలని నిర్ణయించుకున్నారు. ఈ సమయంలో ఓ హోటల్ గదిలో ఉన్నవారిని హరియాణా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ లాల్ బడోలీ, ప్రముఖ సింగర్ రాకీ మిట్టల్ కలిశారు. నటిగా అవకాశం ఇస్తానని రాకీ, ప్రభుత్వంలో పెద్ద ఉద్యోగం ఇప్పిస్తానని బడోలీ చెప్పినట్టు బాధితురాలు తెలిపారు. అనంతరం.. స్నేహితురాలిని బయటకు పంపించి.. ప్రత్యేకంగా మాట్లాడాలంటూ.. సదరు యువతిపై సామూహి కంగా అత్యాచారం చేశారు. అంతేకాదు.. పలుమార్లు తర్వాత కూడా.. కలిసి తనపై అత్యాచారం చేసినట్టు బాధితురాలు ఆరోపించారు. ఇక, ఈ క్రమంలో ఒకరు తర్వాత.. ఒకరు ఈ సన్నివేశాలను వీడియో కూడా చిత్రీకరించారని.. ఎక్కడైనా చెబితే చంపేస్తామని బెదిరించినట్టు బాధితురాలు పేర్కొన్నారు. దీంతో ఢిల్లీ పోలీసులు తాజాగా ఆమెను వైద్య పరీక్షలకు పంపించి కేసు నమోదు చేశారు.



## ఏమిటీ స్లీప్ డివోర్స్..

మొగుడూ పెళ్లాలన్న తర్వాత మాటా మాటా పెరగటం.. తిట్టుకోవటం.. అరుచుకోవటం.. అభిప్రాయ బేధాలతో ఆవేశాలకు.. ఆవేదనలకు గురి కావటం కామన్ గా జరిగేదే. సినిమాల్లో చూపించినంత అప్యాయ.. అనురాగాలు కాస్త తక్కువే. అందునా.. ఇటీవల కాలానికి చెందిన వారిలో అయితే.. ఇవన్నీ మరింత తక్కువగా ఉంటాయన్న సంగతి తెలిసిందే. గతానికి భిన్నంగా రిలేషన్ ను బ్రేకప్ చేసుకోవటం ఎంత సింపుల్ గా మారిందో.. జీవిత భాగస్వామితో బంధాన్ని ఇట్టే ముగించేస్తున్న వైనాలు అంతకంతకూ ఎక్కువ అవుతున్నాయని చెబుతున్నారు. మధుమేహం.. ఆ డ్రింక్స్ దే తప్పంతా.. చిన్న విషయాలు చిలికి చిలికి గాలివానలా మారి విడిపోతున్న జంటలకు సరికొత్త మేనేజ్ మెంట్ థియరీని చెబుతున్నారు నిపుణులు. చిన్న విషయాలే తెగే వరకు వెళ్లకూడదంటే స్లీప్ డివోర్స్ బ్రహ్మాండంగా పని చేస్తుందని.. విడిపోవాలనుకునే జంటల మధ్య ప్యాచప్ కు ఈ కాన్సెప్టు వర్కువుట్ అవుతుందంటున్నారు. ఇంతకూ ఈ స్లీప్ డివోర్స్ అంటే ఏమిటి? ఇందులో భాగంగా ఏం చేయాలో వివరిస్తున్నారు నిపుణులు. అభిప్రాయ బేధాలు కానీ.. ఇతర అంశాల కారణంగా కట్టలు తెగే కోపంలో ఉన్న జీవిత భాగస్వాములు నిద్ర పోయే వేళలో వేర్వేరుగా ఉండాలని చెబుతున్నారు. దీని వల్ల మనసు కుదుట పడటంతో పాటు.. ఎదుటి వాళ్ల వెర్షన్ ను అర్థం చేసుకునే సమయం దొరుకుతుందని చెబుతున్నారు. అంతేకాదు.. చక్కటి నిద్ర మానసిక ఒత్తిడికి మంచి మందుగా చెబుతున్నారు. దీంతో.. రోజును తాజాగా స్టార్ట్ చేయటానికి సాయం చేస్తుందని చెబుతున్నారు. దీనికి కారణం లేకపోలేదని చెబుతూ.. చాలామంది మగాళ్లు ఎంత పెద్ద గొడవైనా ఏమీ జరగనట్లుగా వ్యవహరిస్తుంటారు. కానీ.. ఆడవాళ్లు మాత్రం దేన్నీ అంత త్వరగా మర్చిపోరు. అయితే.. ఈ పద్ధతి అన్నిసార్లు అంత మంచిది కాదంటున్నారు. ఈ కోపం తగ్గాలంటే ఒంటరిగా ఒక రాత్రి నిద్రపోవటమే బెటర్ గా సూచిస్తున్నారు. గొడవలయ్యాక చాలామంది బాధ పడుతూ కూర్చుంటారని.. దానికి భిన్నంగా తమ భాగస్వామి మాత్రం గుర్రు పెట్టి మరీ నిద్ర పోతుంటారని.. ఇలాంటివి నిద్రపోని భాగస్వామిలో మరింత ఒత్తిడిని.. కోపాన్నీ పెంచేస్తుందని చెబుతున్నారు. అందుకే చిన్న చిన్నకారణాలతో విడాకులు తీసుకునే కన్నా..వేర్వేరుగా పడుకోవటం ద్వారా ప్యాచప్ కు ప్రయత్నించట మంచిదని చెబుతున్నారు.







## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం- నిరూపయోగ ప్లాస్టిక్ ని సేకరించి రిసైకిల్ చేద్దాం

### మన్యం కవి నూనె రమేష్



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**
అల్లూరి సీతారామరాజు జిల్లా,కూనవరం మండలంలో ప్లాస్టిక్ వస్తువులు వాడకం ను తగ్గించడం మీద అవగాహన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో మన్యం కవి నూనె రమేష్ మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేబడుతున్న ప్లాస్టిక్ రీసైక్లింగ్ గురించి వివరిస్తూ, ప్లాస్టిక్ కవర్లు, సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ వస్తువులు, డైలీ మనం వివిధ అవసరాల కోసం వాడే ప్లాస్టిక్ కవర్లు ఎక్కడ పడితే అక్కడ పడేయ్యడం వలన భూమిలో కలవక భూమి కలుషితం అవుతుంది. పశువులు ఆ ప్లాస్టిక్ ని తిని మృత్యువాత పడుతున్నాయి. మనం ఇంట్లో వాడే ప్లాస్టిక్ ను ఒక ప్లాస్టిక్ డబ్బాలో భద్రపరిచి రిసైక్లింగ్ లేదా పశువులు తినకుండా కాల్చే ప్రయత్నం కోసం ప్రజల్లో అవగాహన మరియు కొన్ని డబ్బాలు పంచడం కోసం మేమున్నాము పౌండేషన్ ద్వారా ప్రజల్ని చైతన్యం చేసే చిన్న కార్యక్రమం చేద్దాము. సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ సహకారం అందిం చాలనిమన్యం కవి, రెడ్ క్రాస్ లైఫ్ మెంబెర్ నూనె రమేష్ పిలుపునిచ్చారు.

# క్యాన్సర్ నిర్ధారణకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తాం

- ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో
- స్వచ్ఛంద సంస్థల సేవలు అమోఘం
- ఐఆర్.సిఎస్ జనరల్ సెక్రటరీ ఎ.శ్రీరాములు

ఎటపాక / భద్రాచలం , విశ్వం వాయిస్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో క్యాన్సర్ నిర్ధారణ కొరకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జనరల్ సెక్రటరీ ఎ.శ్రీరాములు తెలిపారు. ఐఆర్.సిఎస్ , మారుతి నర్సింగ్ కాలేజ్ , లయన్స్ క్లబ్ భద్రాచలం వారి అధ్వర్యంలో ఎస్ఆర్ వాసవి అసోసియేషన్ యుఎస్ఎ వారి సహకారంతో మారుతి నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన నేత్ర శస్త్ర చికిత్స శిబిరంలో నేటి వరకు ఉచితంగా 903 మందికి కంటి ఆపరేషన్లను ప్రఖ్యాతి చెందిన 'పుష్పగిరి కంటి ఆసుపత్రి' సికింద్రాబాద్ వారి సారథ్యంలో నిర్వహించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జనరల్ సెక్రటరీ ఎ.శ్రీరాములు , తెలంగాణ రాష్ట్ర శాఖ పాల్గొని కళ్ళజోళ్ళను పంపిణీ చేసి స్వచ్ఛంద సంస్థల సేవలను కొనియాడారు. మారుమూల పేద గిరిజన ప్రాంతమైనటువంటి భద్రాచలంలో క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ కొరకు ప్రత్యేక వైద్యశిబిరాలు, ఐఆర్.సిఎస్ భద్రాచలం ఆధ్వర్యంలో చేపడతామని, అదే విధంగా ఐఆర్.సిఎస్ రక్తనిధి కేంద్రా నికి



కావలసిన ఆధునిక పరికరాలు అందజేయుటకు చర్యలు చేపడ తామని శ్రీరాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ యస్.వెంకటపుల్లయ్య మాట్లాడుతూ అంధత్వ నివారణ కొరకు స్వచ్ఛంద సంస్థల వారు చేస్తున్న సేవలను కొనియా డారు. అనంతరం డిస్ట్రిక్ కో ఆర్డినేటర్, ప్రోగ్రాం చైర్మన్ డా.ఎస్. ఎల్.కాంతారావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అను మతితో భద్రాచలం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సహకారంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి వారు కార్యక్రమాన్ని నిర్వహించారని వారికి ధన్యవాదాలు




తెలిపారు. నేటి వరకు 1200 మందికి కంటి అద్దాలు అందించేందుకు ఎంపిక చేయడం జరిగిందని, 900 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్.ఎల్.కాంతారావు, లయన్.జి.రాజారెడ్డి, లయన్ వై.సూర్య నారాయణ, చారుగుళ్ళ శ్రీనివాస్, డా.వై.భాను ప్రసాద్, డా.వి.కామేశ్వరరావు, జి.సంజీవరావు, రొటేరియన్ కె.అబ్రహం, జి.సుధాకర్ రావు, డా.ఆర్.నారాయణ, గోళ్ళ భూపతిరావు, లయన్ పి.సీతారామిరెడ్డి, మారుతి కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ధ్యేయపు దారి పట్టుకు వెళితే, గమ్యం కాదా 'మధుశాల'



ఒక లోతైన తాత్విక చిం తనతో, నిగూఢమైన భావావేశంతో జలపాతంలా సాగిపోయినప్రసిద్ధ హిందీకవి, పద్మభూషణ్ డాక్టర్ హరివంశ్ రాయ్ బచ్చన్ కావ్యం 'మధు శాల' నన్ను ఆకట్టుకుంది. దాన్ని ఎలాగైనా తెలుగు పాఠకులకు అందించాలని తహతహలాడాను. కానీ, నేనేమో భాషా పండితుణ్ణి కాదు. హిందీ మూలంలో ఉన్న ఆ లయలు, హొయలు తెలుగులోకి తెచ్చేదెట్లా? అదే భావాన్ని తెలుగు వచన కవిత్వంలోకి మారిస్తే బావుండదు. తేలిపోతుంది. మరి ఎలా? ఎలా అని కూర్చుంటే లాభం లేదు. శ్రమించాల్సిందే. సాధించా ల్సిందేనని కొన్ని నెలలపాటు నేను మధుశాల వెంటపడ్డాను. ఇకనేం, ఆ తర్వాత అదే నా వెంటపడుతూ ఇదిగో ఇలా వచ్చింది. కోరుకున్న మధువేదైతే ఉందో అందలేదు నాకిప్పటికి / కోరుకున్న మధుపాత్రా అంతే, అందదు కద నాకెప్పటికి / వెర్రివాడి వలె వెంట పడితినా? అయినా అందదు ఆ సాకీ / పిచ్చివాడి వలె ఎంత తిరిగినా అందదు అందని మధుశాల. మధువు ఇతివృత్తంగా గొప్ప కవిత్వం పండించిన హరివంశ్ రారు తాగుడుకు అలవాటు పడలేదు. అంతేకాదు, ఆయనకు మధువు రుచి కూడా తెలియదన్న విషయం తెలుసుకున్నాక, ఆయనపై ఒక గౌరవభావం కలిగింది. మధుశాల-అంటే ఇక్కడ కేవలం మధుశాల కాదు. ఒక ధ్యేయానికి, ఒక గమ్యానికి అది సంకేతం! ధ్యేయాన్ని బట్టి ఒక్కొకరి మధుశాల ఒక్కో రకంగా మారుతూ ఉంటుంది. నీ హృదయపు లోతెందుందో మధుపాత్రలో లోతం తుంటుంది. నీ మనసున మత్తెంతుందో మధువున మత్తంతుంటుంది. నీ భావుకత అందం ఎంతో సాకీ అంతటి సుందరము.

## 100 మంది ఒలింపిక్ పతకాలు వాపస్.. కారణమిదే ..!



పారిస్ ఒలింపిక్ పతకాలు నాసిరకంగా ఉన్నాయన్న విమర్శలు వినబడుతున్నాయి. విశ్వక్రీడలు ముగిసి ఏడాది కూడా పూర్తికాకుండానే.. చాలావరకు పతకాలపై ఉన్న లోహపు పూత చెదిరిపోయి.. అవి నాసిరకంగా దారుణంగా తయారయ్యాయి. ఇప్పటికే పతకాల్లో లోపాలను గమనించి 100 మంది అథ్లెట్లు వాటిని వాపస్ చేశారు. దీనిపై అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీ స్పందించింది. లోపభూయిష్టంగా ఉన్న 2024 ఒలింపిక్ పతకాలను మార్చి కొత్తవి ఇస్తామని ఆంగ్ల వార్త సంస్థ ఏఎఫ్‌పీకి వెల్లడించింది. "ది పారిస్ 2024 ఒలింపిక్ గేమ్స్ నిర్వాహక కమిటీ ఫ్రెంచ్ ప్రభుత్వ మింట్‌తో కలిసి పనిచేస్తోంది. ఆ సంస్థే పతకాల తయారీ, నాణ్యతకు బాధ్యత వహిస్తోంది. మెడల్స్‌పై వస్తున్న ఫిర్యాదులను పరిశీలించి.. లోపభూయిష్టంగా ఉన్న వాటిని ఫ్రెంచి ప్రభుత్వ మింట్ రీప్లేస్ చేస్తుంది. ఈ ప్రక్రియ మరికొన్ని వారాల్లో ప్రారంభం కానుంది" అని వివరించింది. మరోవైపు ఫ్రెంచి ప్రభుత్వ మింట్ మాత్రం ఇవి నాసిరకంగా ఉన్నాయని వస్తున్న విమర్శలను తిప్పికొట్టింది. గత ఆగస్టు నుంచే లోపాలను ఉన్న పతకాలను మార్చి ఇచ్చామని పేర్కొంది. ఇప్పటివరకు దాదాపు 100 అథ్లెట్లు వాటిని వాపస్ చేసినట్లు లా లెట్రె పత్రిక పేర్కొంది. మరికొందరు అథ్లెట్లు సోషల్ మీడియాలో వాటి ఫొటోలు పోస్టు చేస్తున్నట్లు వెల్లడించింది. అమెరికాకు చెందిన స్కేట్ బోర్డర్ హుస్టన్ అయితే వీటి నాణ్యతపై ఫిర్యాదు చేశారు. ఈ ఒలింపిక్స్‌లో 5,084 స్వర్ణ, రజత, కాంస్య పతకాలను అథ్లెట్లకు ఇచ్చారు. వీటిని విలాసవంతమైన నగలు తయారుచేసే చౌమెట్ సంస్థ డిజైన్ చేసింది. ఒలింపిక్స్‌లో విజేతగా నిలిచిన అథ్లెట్‌కు స్వర్ణ పతకం బహుమతిగా ఇస్తారు. దీన్ని పూర్తిగా బంగారంతో చేయరు. వెండితో రూపొందించారు. పైన బంగారు పూత పోశారు. అథ్లెట్లకు ప్రదానం చేసే స్వర్ణ పతకంలో 92.5 శాతం వెండి ఉంది. 6 గ్రాముల బంగారాన్ని ఉపయోగించారు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో విజేతకు ఇచ్చే స్వర్ణం విలువ రూ.62 వేల నుంచి 71 వేల మధ్య విలువ ఉంటుంది. ఇక పూర్తిగా వెండి మాత్రమే ఉపయోగించే రజత పతకం విలువ సుమారు రూ.37 వేలు పలుకుతుంది. కాంస్య పతకాన్ని 95 శాతం రాగి.. 5 శాతం జింక్ మేళవింపుతో రూపొందించారు. దీని తయారీ విలువ రూ.500 ఉంటుంది. ఈసారి పతకాల్లో ఈఫిల్ టవర్ నుంచి తీసిన ఉక్కును కలిపారు. అయితే ఈ పతకాల తయారీ ఖర్చు ఎంత అయినప్పటికీ విలువ అమూల్యమే. కానీ సాధించిన ఘన విజయాలకు ప్రతీకగా ఉండే పతకాలు ఏడాది కూడా కాకముందే నాసిరకంగా మారుతుండటంతో వాటిని అథ్లెట్లు వాపస్ చేస్తున్నారు.

## ఇంగ్లండ్‌ను క్లీన్ స్వీప్ చేసిన ఆసీస్



మహిళల యాషెస్ సిరీస్-2025లో భాగంగా ఇంగ్లం డ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను ఆస్ట్రేలియా 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. శుక్రవారం జరిగిన మూడో వన్డేలో ఆసీస్ 86 పరుగుల తేడాతో ఘన విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 308 పరుగులు చేసింది. మిడిలార్డర్ బ్యాటర్ ఆష్లే గార్డ్‌నర్ (102 బంతుల్లో 102 బీ 8 ఫోర్లు, సిక్స్) కెరీర్‌లో తొలి శతకంతో చెలరేగిపోగా, బెత్ మూనీ (64 బంతుల్లో 50 బీ 4 ఫోర్లు), తహిళ మెక్‌గ్రాత్ (45 బంతుల్లో 55 బీ 8 ఫోర్లు) అర్ధ సెంచరీలతో రాణించారు. ఆఖర్లో జార్జియా వేర్హమ్ (12 బంతుల్లో 38 నాటౌట్ బీ 5 ఫోర్లు, 2 సిక్సర్లు) మెరుపు ఇన్నింగ్స్‌తో ఆకటు ్టకుంది. ఆసీస్ ఇన్నింగ్స్‌లో ఫోబ్ లిచ్‌ఫీల్డ్ 15, అలైసా హీలీ 15, ఎల్లిస్ పెర్రీ 2, అన్నాబెల్ సదర్‌ల్యాండ్ 10, అలానా కింగ్ 9, కిమ్ గార్త్ 1 (నాటౌట్) పరుగులు చేశారు. ఇంగ్లండ్ బౌలర్లలో లారెన్ బెల్, నాట్ సీవర్ బ్రంట్, చార్లీ డీన్ తలో రెండు వికెట్లు పడగొట్టగా.. లారెన్ ఫైలర్, సోఫీ ఎక్లెస్టోన్ చెరో వికెట్ దక్కించుకున్నారు. 222 పరుగులకే ఇంగ్లండ్ ఆలౌట్! 309 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరి లోకి దిగిన ఇంగ్లండ్ 42.2 ఓవర్లలో 222 పరు గులకే ఆలౌటై, ఘోర పరాజయాన్ని మూటగ ట్టుకుంది. ఆసీస్ లెగ్ స్పిన్నర్ అలానా కింగ్ ఐదు వికెట్లు తీసి ఇంగ్లండ్‌ను మట్టికరిపించింది. మెగాన్ షట్ మూడు, జార్జియా వేర్హమ్ రెండు వికెట్లు పడగొట్టారు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో ట్యామీ బేమౌంట్ (54), నాట్ సీవర్ బ్రంట్ (61) అర్ధ సెంచరీలతో రాణించగా.. డాన్ వ్యాట్ హాడ్జ్ (35), ఆమీ జోన్స్ (30) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో కెప్టెన్ హీథర్ నైట్ 14, చార్లీ డీన్ 12, సోఫీ ఎక్లెస్టోన్ 2, లారెన్ బెల్ 6 (నాటౌట్) పరుగులు చేయగా.. మయా బౌచియర్, అలైస్ క్యాప్సీ, లారెన్ ఫైలర్ డకౌట్ అయ్యారు. ప్రస్తుత యాషెస్ సిరీస్‌లో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్, ఏకైక టెస్ట్ మ్యాచ్ జరగాల్సి ఉంది. మల్టీ ఫార్మాట్‌లో జరుగుతున్న ఈ సిరీస్ కోసం ఇంగ్లండ్ జట్టు ఆస్ట్రేలియాలో పర్యటిస్తుంది. వన్డే సిరీస్ క్లీన్ స్వీప్ చేయడంతో ఆస్ట్రేలియా ఖాతాలో ఆరు పాయింట్లు (ఒక్కో వన్డేకు రెండు పాయింట్లు) ఉన్నాయి. ఆసీస్ మరో రెండు పాయింట్లు సాధిస్తే యాషెస్ సిరీస్‌ను కైవసం చేసుకుంటుంది. ఒకవేళ ఈ సిరీస్‌లో ఇంగ్లండ్ గెలవాలంటే మూడు టీ20లతో పాటు ఏకైక టెస్ట్ మ్యాచ్ కూడా గెలవాల్సి ఉంటుంది.

## మహనీయుడు



ఆ పాఠశాలలో వార్షికోత్సవం రోజున ఒక వినూత్న కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. 'విద్యార్థులంతా వారికి ఆసక్తి ఉన్న విషయాలపై అయిదు నిమషాలు మించకుండా ప్రసంగించాలి. ఎవరు బాగా ప్రసంగిస్తారో వారికి బహుమతి ఇవ్వబడుతుంది!' అని ప్రకటన చేశారు. ఒక్కొక్కరే ప్రసంగించడం మొదలు పెట్టారు. ఒక విద్యార్థి పాలపుంత వింతలు, విశేషాలు గురించి మాట్లాడాడు. ఒక విద్యార్థిని ఆహారపు అలవాట్లు గురించి, వివిధ విటమిన్లు, లవణాలు, ఖనిజాల ఆవశ్యకత గురించి వివరించింది. ఆఖరుగా వచ్చిన ఆయుష్ అనే విద్యార్థి 'నేను మీకందరికీ ఒక ఆసక్తికరమైన, ముఖ్యమైన విషయం చెపుతాను.' అన్నాడు. 'అలగ్జాండర్ ఫ్లెమింగ్ స్కాట్‌ల్యాండ్‌కి చెందిన డాక్టర్. సూక్ష్మజీవి నిపుణుడు. అయన నిరంతరం పరిశోధనలలో మునిగితేలేవాడు. 1928లో ఒకరోజు ఆయనకి ఆరోగ్యం బాగా లేదు. విపరీతమైన రొంపతో బాధ పడుతున్నాడు. అయినా కూడా తన ప్రయోగశాలలో పనిచేస్తున్నాడు. అయన ముక్కులోని స్రావం విపరీతంగా కారిపోసాగింది. ఆయన దానిని ఒక స్లయిడ్‌పై ఉంచి మైక్రోస్కోప్ కింద పరీక్షించాడు. అయన ఊహించినట్లుగానే అందులో స్ట్రెప్టోకాకస్ బ్యాక్టీరియాలు విపరీతంగా ఉన్నాయి. అయన ఆ స్లయిడ్‌ని కిటికీలో పెట్టేసి, తన పరిశోధనలు గావించాడు.ఆరోజు ల్యాబ్ నుంచి వెళ్లేటప్పుడు కిటికీ తలుపు మూయడం మరిచిపోయాడు. మరునాడు ఉదయం వచ్చి చూసేసరికి ఆ స్లయిడ్ పైన, చుట్టుపక్కల ఏదో బూజులాంటిది పడి ఉండడం గమనించాడు. ఆయన తన స్రావం ఉన్న స్లయిడ్‌ని మైక్రోస్కోప్ కింద ఉంచి పరిశీలించాడు. ఆశ్చర్యంగా అందులో ఉండే బాక్టీరియా కరిగిపోయి, నశించిపోయి ఉన్నాయి. ఆ తరువాత ఆ బూజు బాక్టీరియాని చంపేసింది అని గ్రహించాడు. అదే అయన కనుక్కున్న పెన్సిలియం మందు, మొదటి ఏంటీబయోటిక్ !! ద్వితీయ ప్రపంచ యుద్ధంలో ఎంతో మంది సైనికులు యుద్ధంలో అయిన గాయాలతో చనిపోకుండా ఆ మందు కాపాడింది. అసలు వైద్య శాస్త్రాన్ని పూర్తిగా మార్చేసింది. అలగ్జాండర్ ఫ్లెమింగ్ మానవాళికి గొప్ప మేలు చేసిన మహనీయుడు. అయన పరిశోధనకి 1945లో నోబుల్ బహుమతి లభించింది. లఅయితే ఏంటీబయోటిక్స్ మనం స్వంతంగా వాడకూడదు. డాక్టర్ చెప్పినట్లే తప్పకుండా వాడాలి' అంటూ ఉపన్యాసం ముగించాడు. ఆయుష్ చెప్పినంత సేపు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతో ఆసక్తిగా విన్నారు. చప్పట్లు కొట్టారు. దాంతో అతనికే బహుమతి ఇచ్చారు.

## ఏనుగు- కుందేలు

అనగనగా ఒక అడవిలో ఏనుగు, కుందేలు మంచి స్నేహితులు. ఒకసారి కుందేలుకు అడవి అంతా తిరిగి రావాలని కోరిక కలిగింది. వెంటనే ఏనుగు వద్దకు వెళ్లి తన కోరిక చెప్పింది. ఏనుగు కుందేలును తన వీపుపై ఎక్కించుకొని, అడవి అంతా తిప్పి చూపించసాగింది. మధ్యాహ్నం వేళకి బాగా అలిసిపోయాయి. ఓ చెట్టు కింద రెండూ విశ్రాంతి తీసుకుంటున్నాయి. అటుగా వెళ్తున్న ఒక నక్క కుందేలును చూసింది. ఎలాగైనా కుందేలును తినాలని అనుకుంది. ఏనుగుకి దాహం వేసి, నీళ్లు తాగడానికి చెరువు దగ్గరకి వెళ్ళింది. ఇది గమనించిన నక్క, కుందేలును తినడానికి దగ్గరకు వచ్చింది. కుందేలు భయంతో ఏనుగు వైపు పరుగులు తీసింది. ఏనుగు గమనించి తన స్నేహితుడిని తినడానికి వచ్చిన నక్కను తొండంతో ఎత్తి నేలకేసి కొట్టింది. అదిరిపోయిన నక్క, ఆ దెబ్బతో భయంతో అడివిలోకి పారిపోయింది.



## యువ క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డికి సీఎం చంద్రబాబు అభినందన



అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబును భారత యువ క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఏపీ సచివాలయంలో తనను కలిసిన నితీశ్‌ను సీఎం అభినందించారు. ఈ సందర్భంగా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) తరఫున ప్రకటించిన రూ.25 లక్షల చెక్కును నితీశ్‌కు చంద్రబాబు అందజేశారు. ఆస్ట్రేలియా పర్యటనలో సెంచరీ చేయడం ద్వారా తెలుగువారి సత్తాను నితీశ్ ప్రపంచానికి చాటారని చంద్రబాబు కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ అధ్యక్షుడు, టీడీపీ ఎంపీ కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి లోకేశ్‌తో భేటీ: విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌తో నితీశ్‌కుమార్ రెడ్డి గురు వారం భేటీ అయ్యారు.

తెలుగువారి సత్తాను అంతర్జాతీయ వేదికలపై నితీశ్ చాటారని లోకేశ్ అభినందించారు. సన్మానించి, వేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని బహూకరించారు. క్రీడా పాలసీలో క్రికె ట్‌ను చేర్చి, క్రీడాకారుల్ని ప్రోత్సహించాలని ఈ సందర్భంగా నితీశ్ కోరారు.

## అందించిన ప్రేక్షకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు

### నందమూరి బాలకృష్ణ

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటించిన చిత్రం 'డాకు మహారాజ్'. బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్ తో 'డాకు మహారాజ్'ను నిర్మించారు. తమన్ సంగీతం అందించిన ఈ చిత్రంలో బాబీ డియోల్, ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, ఊర్వశి రౌతేలా కీలక పాత్రలు



పోషించారు. 'డాకు మహారాజ్' చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలైంది. మొదటి షో నుంచే ప్రేక్షకుల నుంచి విశేష స్పందనను సొంతం చేసుకున్న ఈ సినిమా భారీ వసూళ్లతో బాక్సాఫీస్ దగ్గర సంచలనాలు సృష్టిస్తోంది. కేవలం ఐదు రోజుల్లోనే రూ.114 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టి, బాలకృష్ణ కెరీర్ లోనే అతి పెద్ద విజయం దిశగా దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ లోని ఐటీసీ కోహినూర్ లో విజయోత్సవ సభను నిర్వహించిన చిత్ర బృందం, డాకు మహారాజ్ సినిమాకి ఇంతటి విజయాన్ని అందించిన అభిమానులకు, ప్రేక్షకులను కృతజ్ఞతలు తెలిపింది. గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ, "నేను దైవాన్ని నమ్ముతాను. అలాగే నా తల్లిదండ్రుల ఆశీర్వాదం, కళామతల్లి ఆశీర్వాదం. ఇవన్నీ కలగలిపితే ఒక డాకు మహారాజ్. వరుసగా ఇది నాకు నాలుగో విజయం. కోవిడ్ సమయంలో సాహసించి అఖండ సినిమాను విడుదల చేశాము. ఆ సినిమా అఖండ విజయం సాధించడమే కాకుండా, ప్రేక్షకులు థియేటర్లకు వస్తారనే ధైర్యాన్ని ఇతర సినిమాలకు కలిగించింది. ఆ వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి. ప్రతి సినిమాని ఒక ఛాలెంజ్ గా తీసుకొని చేస్తాను. ప్రేక్షకులకు ఎటువంటి సినిమా అందించాలనేది నటీనటులు, దర్శకనిర్మాతలు ఆలోచించుకోవాల్సిన విషయం. 'డాకు మహారాజ్' కథ అనేది నీటి గురించి. నీటి సమస్య గురించి ప్రజలకు అవగాహన కలిగించిన సినిమా డాకు మహారాజ్. ఒక తెలుగు ఇంజనీర్ రాజస్థాన్ వెళ్లి, అక్కడి ప్రజల కోసం డాకుగా మారడం ఈ సినిమాలో చూశారు. మా సినిమాని ఆదరించి, అఖండమైన విజయాన్ని అందించిన తెలుగు ప్రేక్షకులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రతి నటుడు నుంచి అందమైన హావభావాలను రాబట్టుకోగలిగాడు దర్శకుడు బాబీ. నన్ను ఎంతగానో ప్రేమించి, నాలో ఉన్న నట విశ్వరూపాన్ని ఆవిష్కరించేలా చేశాడు. మంచి సన్నివేశాలతో, క్లుప్తంగా, అందంగా సినిమాని రూపొందించాడు. థమన్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అభిమానులు తన ఇంటిపేరు మార్చేశారు.



## టాప్ మోడల్ జాజియా బాలేరి

నటనను కెరీర్‌గా మార్చుకున్న మోడల్స్‌లో జాజీ బాలేరిని ఒకరు. ప్రస్తుతం మన దేశంలో ఉన్న టాప్ మరియు విజయవంతమైన మోడల్‌లలో ఆమె ఒకరు. ఆమె లండన్‌లో జన్మించింది మరియు బ్రిటిష్ పౌరసత్వం కలిగి ఉంది. నటి తర్వాత మరిన్ని అవకాశాల కోసం భారతదేశానికి మకాం మార్చింది. పంజాబీ భాషలో విడుదలైన తేరీ మేరీ జోడి చిత్రంతో ఆమె నటిగా రంగప్రవేశం చేసింది. తొలి చిత్రం 2019లో విడుదలైంది మరియు అప్పటి నుండి ఆమె తన అభిమానులను మరియు అనుచరులను ఆకట్టుకుంటూనే ఉంది. జాజీ మోడల్ కాబట్టి, ఆమె తన కొత్త చిత్రాలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూనే ఉంటుంది. ఇటీవలి సెట్‌లో, ఆమె ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న చిత్రాల వరుస చిత్రాలను షేర్ చేసింది. పింక్ కలర్ డ్రెస్ వేసుకుని ఆకట్టుకుంది. లేబుల్ డికి చెందిన డింపుల్ ష్రాఫ్ నటికి దుస్తులను అందించారు. జెరాకి జ్యువెల్స్ ఆభరణాలను అందించింది. భారతి జంగ్రా నటి కోసం పనిచేసిన ఫ్యాషన్ స్టైలిస్ట్ స్టైలిస్ట్. సమంత ఈడెన్ మేకప్ ఆర్టిస్ట్. గిరీష్ హెయిర్ స్టైలిస్ట్. అమన్ నాగోషే ఈ చిత్రాలను బంధించిన ఫోటోగ్రాఫర్.

సినీ వాయిస్ CINEMA

## కోతలు..మోతలు వెనుక జైలర్ రియాల్టీ !




జైలర్ -2 అనౌన్స్ మెంట్ టీజర్ ఇప్పటికే సోషల్ మీడియాలో సంచలనమవుతుంది. జైలర్ ని మించి జైలర్ -2 ఉండబోతుందని ప్రీ టీజర్ తోనే అర్ధమైంది. టైటిల్ టీజర్ నే ఇలా వదిలారంటే అసలైన టీజర్, ట్రైలర్ ఎలా ఉంటాయి? అన్నది ఊహకి కూడా అందడం లేదు. మరోవైపు అనిరుద్ బీజీఎమ్ తో పిచ్చెక్కించడం ఖాయం. ఇలా జైలర్ -2పై ఎవరి అంచనాలు వారివి. తాజాగా టైటిల్ టీజర్ మేకింగ్ వీడియోను రిలీజ్ చేసారు. ఇందులోనూ కోతలు..మోతల వెనుక కష్టం కనిపిస్తుంది. రజనీకాంత్, నెల్సన్, అనిరుద్ సహా ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులు బ్యాకెండ్లో ఎంతగా శ్రమించారు అన్నది అర్థం పడుతుంది. యాక్షన్ సీక్వెన్స్ ని హైలైట్ చేయడంతో మేకింగ్ లో వాళ్ల కష్టమంతా కనిపిస్తుంది. టైటిల్ టీజర్ కోసమే ఇంతగా శ్రమించారంటే షూట్ పూర్తి స్తాయిలో మొదలైతే? రజనీకాంత్ మళ్లీ షర్ట్ విప్పాల్సిందే. ఇందులో రజనీకాంత్ కాస్త వయసు మళ్లిన పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఆయన స్వాగ్ ని బేస్ చేసుకుని నెల్సన్ తెరకెక్కిస్తోన్న చిత్రమిది. రజనీకాంత్ స్టైల్..ఇమేజ్‌కి మరింత మంది స్టార్ క్యాస్టింగ్ ని యాడ్ చేసి సినిమా రేంజ్ ని పెంచుతున్నాడు. జైలర్ -2లోనూ స్టార్ హీరోలు చాలామంది భాగమవతారని ఇప్పటికే ప్రచారంలో ఉంది. ఈసారి తెలుగు సహా హిందీ మార్కెట్ని దృష్టిలో పెట్టుకుని అక్కడ నటీనటులకు ఎక్కువ స్కోప్ ఇచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే తెలుగు నుంచి మెగాస్టార్ చిరంజీవి, నటసింహ బాలకృష్ణ లాంటి అగ్ర హీరోలపేర్లు వినిపిస్తున్నాయి. రజనీకాంత్ ఇమేజ్ అండ్ స్టైల్ కి బాలయ్య అయితే పర్ఫెక్ట్ గా సెట్ అవుతుందని చాలా మంది భావిస్తున్నారు.

## 'ది రాజా సాబ్'.. ఇంకా పెండింగ్ వర్క్ ఎంతుంది?



'ది రాజా సాబ్' చిత్రం విడుదల తేదీ గురించి వస్తున్న చర్చలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారుతున్నాయి. పాన్ ఇండియా నెంబర్ వన్ స్టార్ ప్రభాస్ నెవ్వర్ బిఫోర్ అనే పాత్రలో నటిస్తున్న ఈ సినిమాపై అంచనాలు మామూలుగా లేవు. దర్శకుడు మారుతి తీసుకు రాబోతున్న ఈ హారర్ కామెడీ డిఫరెంట్ గా ఉండబోతున్నట్లు ఇది వరకే ఒక క్లారిటీ ఇచ్చారు. మారుతి స్టైల్ కామెడీ, బలమైన మాస్ ఎలిమెంట్స్‌తో కూడిన ఈ సినిమా సన్నివేశాలు ఆకట్టుకునేలా వచ్చాయని సమాచారం. ఈ చిత్రంలో ముగ్గురు కథానాయికలు నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిధి కుమార్ పాత్రలు ప్రధాన ఆకర్షణగా మారనున్నాయి. ముఖ్యంగా స్పెషల్ మాస్ సాంగ్‌లో ఈ ముగ్గురితో ప్రభాస్ కనిపించే విధానం ప్రేక్షకులకు విశేషంగా నచ్చుతుందని తెలుస్తోంది. ఇప్పటికే ఈ సినిమా కథాపరంగా విశేష ఆసక్తిని రేకెత్తించింది. ప్రభాస్ మొదటి సారి హారర్ కామెడీ జానర్‌లో నటిస్తుండటంతో, దీనిపై స్పెషల్ బజ్ అయితే క్రియేట్ అయ్యింది. ఈ సినిమా టీమ్, కథను మరింత హైలైట్ చేయడానికి ప్రతీ అంశాన్ని చాలా శ్రద్ధగా తెరకెక్కిస్తోందని తెలుస్తోంది. కానీ, ప్రస్తుతం వర్క్ బ్యాలెన్స్ చాలానే ఉందట. ఇక అనుకున్న డేట్ ప్రకారం ఈ సినిమా విడుదల జరుగకపోవచ్చు. దీనికి కారణం షూటింగ్‌లో ఇంకా 80 రోజుల నిడివి మిగిలి ఉండటమే. ముఖ్యంగా గ్రాఫిక్స్ పనులు కూడా ఫినిష్ చేయాల్సి ఉంది.

## చరిత్రలో ఫస్ట్‌టైమ్.. 'ఎ' రేటెడ్‌కి రూ.100 కోట్లు




ఒకప్పుడు ఇండియన్ సినిమాలు రూ.100 కోట్లు రాబట్టడం అంటే చాలా పెద్ద విషయం. కానీ ఇప్పుడు రూ.1000 కోట్ల సినిమాలు ఏడాదికి దాదాపు అయిదు నుంచి పది వస్తున్నాయి. అయితే మలయాళ సినిమా ఇండస్ట్రీ నుంచి వచ్చిన మార్కో సినిమా రూ.100 కోట్లు రాబట్టడం హాట్ టాపిక్‌గా మారింది. మేకర్స్ మలయాళ సినీ చరిత్రలో మొదటి సారి వంద కోట్ల సినిమా అంటూ పోస్టర్‌ను అధికారికంగా విడుదల చేసి చర్చనీయాంశం అయ్యారు. ఇప్పటి వరకు మలయాళ సినిమా ఇండస్ట్రీలో ఎన్నో వంద కోట్ల రూపాయలు వసూళ్లు సాధించిన సినిమాలు వచ్చాయి. కానీ ఈ సినిమాను మొదటి వంద కోట్ల సినిమా అనడానికి కారణం ఉంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే... మలయాళ స్టార్ నటుడు ఉన్ని ముకుందన్ హీరోగా మార్కో అనే సినిమా రూపొంది గత ఏడాది డిసెంబర్ 20న క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ దక్కింది. సినిమా విడుదలైనప్పటి నుంచి మలయాళంతో పాటు ఇతర భాషల్లోనూ సినిమా గురించి చర్చ జరిగింది. సినిమా లాంగ్ రన్‌లో రూ.100 కోట్లకు మించి వసూళ్లు రాబట్టింది. ఈ సినిమాలోని రక్తపాత సన్నివేశాలు పీక్స్‌లో ఉన్నాయి. ఇప్పటి వరకు ఏ మలయాళ సినిమాలోనూ చూడని షాకింగ్ సన్నివేశాలు ఈ సినిమాలో ఉన్నాయి. అందుకే ఈ సినిమాకు సెన్సార్ బోర్డ 'ఏ' సర్టిఫికెట్‌ను ఇవ్వడం జరిగింది. మలయాళ సినిమా ఇండస్ట్రీ నుంచి 'ఏ' సర్టిఫికెట్‌తో వచ్చిన సినిమాల్లో రూ.100 కోట్ల వసూళ్లు సాధించిన సినిమా ఇప్పటి వరకు ఒక్కటీ లేదు. మొదటి సారి మార్కో మాత్రమే రూ.100 కోట్లు అంతకు మించి వసూళ్లు రాబట్టింది.

## లైలా టీజర్.. తెల్లగ చేసుడే కాదు తోలు తీసుడు కూడా..!




మాస్ కా దాస్ విశ్వక్ సేన్ లీడ్ రోల్‌లో రాం నారాయణ దర్శకత్వంలో వస్తున్న సినిమా లైలా. షైన్ స్క్రీన్ బ్యానర్‌లో సాహు గారపాటి ఈ సినిమా నిర్మిస్తున్నారు. విశ్వక్ సేన్ సరసన ఆకాంక్ష శర్మ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమా నుంచి టీజర్ రిలీజైంది. మేకప్ మేన్‌గా అందరినీ తెల్లగా చేస్తున్న సోను మీద కొందరు పగబడతారు. అతని మీద రివెంజ్ తీర్చుకోవాలని అనుకుంటారు. ఐతే సోను మాత్రం తెల్లగ్ చేసుడే కాదు తోలు తీసుడు కూడా వచ్చని తన పంజా విసురుతాడు. చివర్లో విశక్ సేన్ లేడీ గెటప్ అదిరిపోయింది. ఓ విధంగా ఈ టీజర్ చూసి సినిమాపై అంచనాలు భారీగా పెరిగేలా ఉందని చెప్పొచ్చు. మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ ఇమేజ్‌కి కరెక్ట్ బొమ్మ అనిపించేలా ఈ సినిమా వచ్చింది. టీజర్ తోనే విశ్వక్ ఫ్యాన్స్ కి ఫుల్ జోష్ ఇచ్చాడు. ఇక ఈ సినిమా కోసం విశ్వక్ లెడీ గెటప్ మాత్రం నెక్స్ట్ లెవెల్ అనిపించేలా ఉంది. మాస్ కా దాస్ ఫ్యాన్స్ కి సినిమా కంటెంట్ కి తగినట్టుగా కావాల్సినన్ని డబుల్ మీనింగ్ డైలాగ్స్ తో అదరగొట్టాడు. సినిమా యూత్ ఆడియన్స్ కి ఇన్ స్టంట్ గా ఎక్కేలా ఉంది. మొన్న సిద్ధు జొన్నలగడ్డ డీజే టిల్లుగా వస్తే ఇప్పుడు విశ్వక్ సేన్ మేకప్ మెన్ సోనుగా వస్తున్నాడు. టీజర్ తో ఇంపాక్ట్ క్రియేట్ చేయడంలో సక్సెస్ అయిన విశ్వక్ సేన్ ఈ సినిమాతో ఎలాంటి రిజల్ట్ అందుకుంటాడో చూడాలి. ఈ సినిమాను ఫిబ్రవరి 14న రిలీజ్ ఫిక్స్ చేశారు మేకర్స్. సినిమా టీజర్ తోనే ఇదొక పక్కా యూత్ ఫుల్ కామెడీ ఎంటర్టైనర్ గా రాబోతుందని హింట్ ఇచ్చారు. ఐతే విశ్వక్ సేన్ వన్ మ్యాన్ షోగా సినిమా ఉంటుందని ఈ టీజర్ చూస్తే అర్థమవుతుంది. కెరీర్ లో ఒక సాలిడ్ సూపర్ హిట్ కోసం ఎదురుచూస్తున్న విశ్వక్ సేన్ సోను పాత్రలో తను చేసిన హంగామాతో వస్తున్న ఈ లైలా ఎలాంటి సక్సెస్ కొడుతుంది అన్నది మాస్ కా దాస్ ఫ్యాన్స్ కి ఆసక్తికరంగా ఉంది.

## మేం బావిలో పడిపోతున్నామని ఎంతోమంది సంతోషించారు.. కానీ: నిర్మాత శిరీష్

విక్టరీ వెంకటేష్, డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్ లో వచ్చిన "సంక్రాంతికి వస్తున్నాం" సినిమా బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇందులో ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరీ హీరోయిన్లుగా నటించారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ లో దిల్ రాజు - శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న రిలీజైన ఈ చిత్రం.. మూడు రోజుల్లోనే 100 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను రాబట్టింది. వీక్ డేస్ లోనూ థియేటర్లలో హౌస్ ఫుల్స్ పడుతున్నాయి. ఈ నేపథ్యంలో సెలబ్రేషన్స్ లో భాగంగా మేకర్స్ ఈరోజు గ్రాండ్ గా సక్సెస్ మీట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు కాస్త ఎమోషనల్ గా



మాట్లాడారు. క్రూషియల్ టైంలో తమ బ్యానర్ కు ఈ సక్సెస్ వచ్చిందని పేర్కొన్నారు. దిల్ రాజు మాట్లాడుతూ "వెంకటేష్, అనిల్ కలిసి చేస్తే ఈ సక్సెస్ వచ్చింది. సినిమా క్రెడిట్ అంతా వాళ్ళకే దక్కుతుంది. లైఫ్ లో హిట్లు, ఫ్లాపులు, యావరేజులు, సూపర్ హిట్లు, బ్లాక్ బస్టర్లు, క్లాసిక్స్ చూసాం. కానీ ప్రతి ఒకరి జీవితంలో ఒక టైం వస్తుంది. డిస్ట్రిబ్యూటర్ గా ఫ్లాపుల్లో ఉన్నప్పుడు 'పెళ్లి పందిరి' సినిమా వచ్చింది. ఫస్ట్ సక్సెస్ వచ్చినప్పుడు ఆ కిక్ వేరేలా ఉంటుంది. వివి వినాయక్ తో ప్రొడ్యూసర్ గా చేసిన ఫస్ట్ సినిమా 'దిల్' సక్సెస్ అయినప్పుడు హ్యాపీగా ఫీల్ అయ్యాం.

విశ్వంవాయిస్ తెలుగుదినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైం వాయిస్
- కెరీర్ వాయిస్
- క్రీడా వాయిస్
- హెల్త్ వాయిస్
- కిడ్స్ వాయిస్
- కిసాన్ వాయిస్
- సక్సెస్ వాయిస్
- తీర్పు వాయిస్
- వనిత వాయిస్
- విద్యా వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com